స్థానిక: 10.5 కిలోమీటర్లు ం. 15

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 294 :: హైద్రాబాద్ 26-11-1960 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

గోపధ నిషేధం విషయం తెల్పివేయాలి

న్యూఢిల్లీ, నవం 25: పశుసంరక్షణ ఎగుమతిని నిషేధించాలని కోరుతూ (శ్రీ) అలిసూబా (కాం) ప్రవేశపెట్టిన ఆర్థికేతర బిల్లుపై నేడు లోకసభలో జరిగిన చర్చలో కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప మాట్లాడుతూ దేశంలో పశుసంపద అభివృద్ధికి గోవధ నిషేధం దోహదంచేస్తుందేమో పరిశీలించవలసిన తరుణం వచ్చిందన్నారు. పశువులవధను నిషేధించడమన్నది నిరుపయోగమైన పశువులసంఖ్య పెరిగి పాలఉత్పత్తి తగ్గే ప్రమాదముందని ఆయన నన్నారు. వ్యవసాయానికి పశువుల క్షేమం ముఖ్యమనీ, అయితే మొత్తం 80 కోట్ల ఎకరాల భూమినుండే పశువులూ, మనుష్యులూ కూడ బతకాలనీ గమనించాలనీ ఆయనన్నారు.

దేశంలో ఆర్టిలరీ దళాల సంక్షేమ సంఘాలు

న్యూఢిల్లీ, నవం 25: రక్షణమంత్రి (శ్రీ) వి. కె. కృష్ణమీనన్ పార్లమెంటీయ సైన్యం ఆర్టిలరీ దళాల దినోత్సవ సందర్భంగా నేడు రేడియోలో ప్రసంగిస్తూ దేశంలో ఆర్టిలరీ దళాల సంక్షేమ సంఘాలు ఏర్పడేట్లు సహకరించడానికి ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలు, కార్మిక నాయకులు, యువకులందరికీ విజ్ఞప్తి చేశారు. పార్లమెంటీయ సైన్యం కొన్ని సంవత్సరాల క్రితంకంటె ఎక్కువయినా ఇంకా పార్లమెంటు మంజూరిచేసిన దళాలు రాలేదన్నారు. ప్రాంతీయ సైన్యంలోనే నిజానికి పౌరసైన్యమన్నారు. ఇంకా దీని పాత్రను ప్రజలు సరిగా అవగాహన చేసుకొనకపోవడం దురదృష్టకరమని ఆయనన్నారు.

ఒప్పందాన్ని సాధించకుండానే ఇండో-పాక్ ఆర్థికచర్చలముగింపు

తిరుపతి కొండపై విమానాశ్రయం

నెలకొల్పాలని దేవస్థానం కేంద్రాన్ని కోరిందని ట్రస్టీలబోర్డుఅధ్యక్షుడుశ్రీపి.ఎన్.అప్పారావువెల్లడి

యాత్రికుల సౌకర్యాల అభివృద్ధికి తగు చర్యలు

(మా స్టాఫ్ విలేఖరి) హైద్రాబాద్, నవంబర్ 25

భారత దేశంలోని ప్రఖ్యాతిగాంచిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో భక్తులకు ఉచిత దర్శనం లభించే సమయం రోజుకు 4 గంటలనుండి 8 గంటలకు హెచ్చించబడినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టీలబోర్డు నూతనాధ్యక్షుడు శ్రీ పైడి నరసింహ అప్పారావు ఎం.ఎల్.ఏ. (పాలకొండ) నేటి సాయంత్రము జాలాజీ భవనంలో జరిగిన పత్రికా ప్రతినిధులగోష్ఠిలో వెల్లడించారు.

ఇంతవరకూ ఉచితదర్శనము ఉదయము 5 నుండి 7 గంటల వరకూ, మధ్యాహ్నం 12నుండి2గంటలవరకూ మాత్రమే పరిమితమైఉండేది ప్రస్తుత ఏర్పాటు ప్రకారము ఉదయము 5నుండి 7వరకేగాక మధ్యాహ్నం 1నుండి 7గంటలవరకూకూడ ఉచితంగా స్వామివారిని దర్శించవచ్చు.

విమానాశ్రయం

తిరుపతి కొండలపర్వత ఒక విమానాశ్రయాన్ని నిర్మించి దేశంలోని వివిధ కేంద్రాలతో తిరుపతికి వాయుమార్గము ఏర్పాటుచేయాలని దేవస్థానం వారు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లుకూడ శ్రీ అప్పారావు వెల్లడించారు.

యాత్రికులకు సౌకర్యాలు

రోజుకు సరాసరి పాతికవేలమంది యాత్రికులు దేవాలయానికివచ్చి పూజచేస్తారనీ, ఉత్సవాలసందర్భంలో లక్షలాదిగా యాత్రికులు వస్తారనీ ఆయనన్నారు. యాత్రికులకు మరిన్ని సౌకర్యాల్ని ఏర్పాటుచేయడానికి పూనుకొన్నట్లు ఆయనచెప్పారు. ఒకేసారి సుమారు 25వేలమంది ఉండడానికి వసతిసౌకర్యం ఉందన్నారు. 1000 కుటీరాల్ని కొండమీదనిర్మించబోతున్నారు. పారిశుద్ధ్యకార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది రెట్టింపు చేయబడింది. రూ. 24 లక్షల ఖర్చుతో నీటివరఫరా పథకం చేపట్టబడింది.

యాత్రికులు పైకిఎక్కడానికి చంద్రగిరివైపున ఎలక్ట్రిక్ లిఫ్టును ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన రిజిస్టరుచేయబడుతున్నది. యాత్రికులకు బస్ సౌకర్యాలు విస్తృతపరచబడుతున్నవి ఇప్పుడున్న 50 బస్‌లకు తోడుగా మరో 10 బస్‌లు నడుపబడుతాయి. యాత్రికుల సౌకర్యార్థం మరో రెండు ధర్మశాలలు నిర్మించబడుతాయి. తిరుచానూర్ రోడ్డు బాగుపర్చబడుతున్నది.

20 లక్షల ఖర్చుతో బంగారుపని

దేవాలయ సింహద్వారంనుండి కొంతవరకూ బంగారుపూత వేయడానికి బంగారు శంఖచక్రాలకు స్వామివారి తూగుటుయ్యాలకు రు. 20 లక్షలు ఖర్చుచేయబడుతున్నదన్నారు తిరుపతిలో నెలకొల్పబడే కేంద్ర సంస్కృత సంస్థకు రు. 25 లక్షల వరకూ దేవస్థానం యిస్తుందన్నారు.

ప్రతి రాష్ట్రంలోనూ అదనముగా సమాచార కేంద్రాల్ని ప్రారంభించే ప్రశ్న పరిశీలించబడుతుందని శ్రీ అప్పారావు అన్నారు. ఆ కేంద్రాలు దేశంలోని వివిధ ప్రాంతాలలోని యాత్రికులకు వసతి, ప్రయాణ సౌకర్యాల విషయమై సమాచారం ఇచ్చి తోడ్పడుతాయి.

దేవసొనం ఆదాయం

దేవస్థానంఆదాయం సంవత్సరానికి 80 లక్షల నుండి రు. 109 లక్షలకు పెరిగిందన్నారు. రెండు సంవత్సరాలలో ఆదాయంసంవత్సరానికి రెండు కోట్ల రూపాయలకు పెరగగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

డబ్బును లెక్కించే యంత్రం

ప్రస్తుతం హుండీలలోని డబ్బును లెక్కించడంలో కొందరి అవినీతి బయట పడిందనీ, కొందరిని శిక్షించడము జరిగిందనీ ఆయనన్నారు. మొత్తం కరెన్సీనోట్లు, నాణెములు లెక్కించే నిమిత్తము రు. 8 లక్షల ఖర్చుతో అమెరికా నుండి ఒక యంత్రాన్ని కొనడానికి ట్రస్టీల బోర్డు నిర్ణయించిన దన్నారు.

డిసెంబర్ 10, 11, 12 తేదీలలో తిరుపతిలో అఖిలభారతవిద్వత్సదస్సు జరిగే సందర్భంలో ట్రస్టీల బోర్డు కూడా తిరుపతిలో సమావేశమై దేవస్థానం కార్యకలాపాల్ని విస్తృతపరిచే విషయమై కొన్ని నిర్ణయాల్ని గైకొంటుందని అప్పారావుగారన్నారు.

నెల్లూరులో నిర్మించే థెర్మల్ యంత్రాంగం

జపాన్‌నుండి కొనడానికి ఏర్పాట్లుజరుగుతున్నవట

టోక్యో, నవం 25

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు వద్ద 1.60 కోట్లయెన్ (జపాన్ నాణెం)లతో నిర్మించే 30,000 కిలోవాట్ల థెర్మల్ యంత్రాన్ని జపాన్‌నుండికొనడానికి భారత ప్రభుత్వం ఆర్డరుయిచ్చింది.

ఈయంత్రం విషయమై తాము భారతప్రభుత్వంతో కంట్రాక్టుపై సంతకాలుచేసుకోవాలని హిటాచీవర్కు ప్రతినిధి అన్నారు.

హరిజన శాసనసభ్యుల మహాసభ వాయిదా

డిసెంబర్ రెండోవారంలో జరుగుతుందని శ్రీ ముత్యాలరావు

హైద్రాబాద్, నవం 25

అఖిలభారత హరిజన, గిరిజన శాసనసభ్యుల మహాసభ డిసెంబర్ రెండోవారానికి వాయిదా పడిందని కన్వీనర్ శ్రీ జె. వి. ముత్యాలరావు ప్రకటించారు.

ప్రధానినెహ్రూ ప్రారంభోత్సవం చేసే యీమహాసభకు కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగజీవనరాం అధ్యక్షత వహిస్తారు.

చోడవరం తాలూకాలో క్షామ పరిస్థితులు

ప్రభుత్వం సహాయం చేయాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

విశాఖపట్నం, నవం 25

విశాఖపట్నం జిల్లా చోడవరము తాలూకాలో వర్షాలులేక నారు ఆలస్యముగా వేయడం జరిగిందనీ, ఆతరువాత కూడ వర్షాలు కురవకపోవడం వలన అవిఎండిపోయినవనీ, ఏమయినా వంట మిగిలినచోట్ల మిడతలదండ్లవలన అది నాశనమయినదనీ ఫలితముగా అక్కడ కాటక పరిస్థితులు ఏర్పడినవనీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డికి ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం తెలియజేశారు.

అక్కడభూమిశిస్తు పూర్తిరెమిషన్ యివ్వాలనీ తక్కావీ ఋణాల సేకరణను వాయిదా వేయాలనీ రైతులకు ఆహారనిల్వలివ్వాలనీ శ్రీ విశ్వనాథం మంత్రికి విజ్ఞప్తి చేశారు.

బస్ రోమియోలకు జరిమానా విధింపు

హైద్రాబాదు, నవం 25

నాల్గవతరగతి మేజిస్ట్రేట్ శ్రీ సి. రంగారెడ్డి ఎల్బీనగర్ శాఖలోని గుమాస్తా దేవరాజ్‌కు, పాండురంగం అనే మరొకనికి ఆర్. టి. సి. బస్‌లో బాలికల్ని వేధించిన నేరానికి నెలరోజుకు రు. 25 జరిమానా విధించారు.

వీరిద్దరూ బస్‌లోని ఆడబాలికల్ని వేధించడం కోసమే బస్ స్టేజివద్ద చూసి కలక్టర్ పోలీసులకుచెప్పాడు. సబిన్స్పెక్టర్ శ్రీ దశరథరెడ్డి వెంటనేవచ్చి వారిని అరెస్టుచేసి సికింద్రాబాద్ స్పెషల్ మెట్రోపాలిటన్ మజిస్ట్రేటుముందు చార్జిషీటును దాఖలుచేశారు.

ఐతే మళ్ళీ సమావేశం కావాలని ఉభయ దేశాల ఆశాభావం

తమతమ దృఢవైఖరులను ఆర్థిక మంత్రులు కొంతవరకూ సడలించుకొన్నారట

న్యూఢిల్లీ, నవం 25

భారత-పాకిస్తాన్‌ల మధ్యగల ఆర్థిక సమస్యలపై అంతిమ నిర్ణయాన్ని గైకొనకుండానే ఉభయదేశాల ఆర్థికమంత్రుల మూడురోజుల చర్చలు నేడు ముగించబడినవి. అయితే పరిష్కారము విషయమై చర్చలు చాల దోహదం చేసినవి. మళ్ళీ తరువాత సమావేశం కావాలని ఉభయ మంత్రులు ఆశిస్తున్నారు

తమ సలహాదార్లతోబాటు భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ షోయిబ్ నేటి సాయంత్రం అంతిమ చర్చలు జరిపారు.

ఈచర్చలలో ఉభయులూ తమతమ దృఢవైఖరులను కొంతవరకూ సడలించుకొని రాజీ కుదురగల అంశాల ప్రాతిపదికను పరిశీలించారనీ తెలుస్తున్నది. వచ్చే సమావేశంలో సమాధానానికి రావచ్చునట.

పాకిస్తాన్ ఆర్థికమంత్రి నేడు రాజఘాట్‌ను సందర్శించి, రాష్ట్రపతిని, ప్రధానిని కలసి రాత్రి అజ్మీర్‌కు బయలుదేరారు.

చర్చలఅనంతరం జారీచేయబడిన ప్రకటనలో ఒకరి అభిప్రాయాల్ని ఒకరు బాగాఅవగాహన చేసుకొన్నట్లు పేర్కొనబడింది.

భారతదేశం తమకు రు.180 కోట్లు యివ్వాలనీ పాకిస్తాన్ అన్నది. (పాకిస్తాన్ పూర్వ ప్రభుత్వం రు. 80 కోట్లే అనేది) భారతదేశానికి దేశ విభజన సందర్భంగా పాకిస్తాన్ రు. 878కోట్లు ఋణపడింది. 1952 నుండి 50 వాయిదాలలో దీన్ని చెల్లించ వలసి ఉంది. ఇండియా ఆమొత్తాన్ని ఒకేసారి వెంటనే చెల్లించాలని పాకిస్తాన్ కోరింది. అదలా సాధ్యంకాదనీ,అన్నిఅంశాల్ని పరిగణనకు తీసుకోవాలనీ ఇండియా వాదించినది. ఇదే ఉభయదేశాల మధ్య ఒప్పందం కుదరకపోవడానికి ప్రధాన కారణమని తెలుతున్నది.

శ్రీపి. సూర్యచంద్రరావు అభ్యర్థిత్వం త్రోసివేత

శాసన మండలి ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా యుసుఫ్

హైద్రాబాదు, నవం 25

శాసనసభా నియోజకవర్గం నుండి శాసనమండలికి జరిగే ఉపఎన్నికలో శ్రీ వసల సూర్యచంద్రరావును కాంగ్రెసు అభ్యర్థిగా నిలపాలనే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీ ఏకగ్రీవ నిర్ణయాన్ని కేంద్ర కాంగ్రెసు పార్లమెంటుబోర్డు త్రోసివేసింది.

లోగడ శాసన మండలికి జరిగిన ఎన్నికలలో ఓటమిచెందిన శ్రీ అబు యుసుఫ్‌ను కాంగ్రెసు అభ్యర్థిగా పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినది. అప్పుడు మరో కాంగ్రెసు ముస్లిం అభ్యర్థికూడ ఓడిపోయాడు.

శ్రీ రావు అచ్యయ్యారావు (విశాఖపురం) మృతివలన యీ ఉపఎన్నిక అవసరమయినది.

శాసనసభ ముందుకు వచ్చే ప్రభుత్వ బిల్లులు

హైద్రాబాద్, నవం 25

నవంబర్ 28న ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశం ప్రారంభమైనప్పుడు ఉపముఖ్యమంత్రి శ్రీ కొండావెంకట రంగారెడ్డి హైద్రాబాద్ కమతాల సమీకరణ, నీలికలనిరోధం (ఆంధ్రప్రదేశ్ విస్తరణ మరియు సవరణ) బిల్లుపై సంయుక్త సెలక్టుకమిటీ నివేదికను ప్రతిపాదిస్తారు

ఇంకా కొందరు మంత్రులు మరికొన్ని ప్రభుత్వబిల్లుల్ని ప్రతిపాదిస్తారు. వాటిలో సహకారచట్టాల రద్దీకరణ బిల్లు ఒకటి.

గాంధారి గ్రామంలో అగ్నిప్రమాదం

ఆరునెలల శిశువు మృతి

హైద్రాబాద్, నవం 25

నిజామాబాద్ జిల్లా గాంధారి గ్రామంలో ఒక అగ్నిప్రమాదంలో ఆరునెలల శిశువు, మూడు బర్రెలు నవంబర్ 22న చనిపోయినట్లు ఇక్కడికిచేరిన అధికారసమాచారంద్వారా తెలుస్తున్నది 17 గుడిసెలు ఐదుబండ్లు కూడ కాలిపోయినవి.

మరణ శిక్ష అమలు

హైద్రాబాద్, నవంబర్ 25

చెన్నమశెట్టి నరసింహులు అనే వ్యక్తి మరణానికి కారకుడైన శ్రీకాకుళం జిల్లా. చెక్కలిశాలూకా గుసలపాడు వాస్తవ్యుడు నత్తెనపల్లి రామబోగిఅను నాతనికి శ్రీకాకుళం సెషన్స్‌జడ్జి మరణశిక్ష విధించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యీ శిక్షను ఖాయపరిచినమీదటనిందితుడిని విశాఖపట్నం సెంట్రల్ జైలులో యీ నెల 15వ తేదీన ఉరితీశారు.

మారుమూలలకుఆయుర్వేద వైద్యముద్వారా ఆరోగ్య సౌకర్యాల విస్తరణ

ఒంగోలుతాలూకా ఆయుర్వేదసభలో సూచన

(మా. వి.)

ఒంగోలు, నవం 25

దేశములో మారుమూల అలోపతి పద్ధతితోబాటు ఆయుర్వేద వైద్య విధానమును విస్తరించాలనీ, ఆరోగ్యదళములను పంపవలసినదనీ, కేంద్ర ప్రభుత్వము వారిని ప్రార్థిస్తూ సంఘమును, కోరవలసినదిగా ఆంధ్రప్రదేశ్ మహామండలిని కోరుచూ, ఒంగోలుతాలూకా ఆయుర్వేద మహాసభలలో తీర్మానించినారు.

మరియొక తీర్మానములో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమువారు ఆయుర్వేద వైద్యవిద్యకు ప్రత్యేకముగా ఒక డైరెక్టరును నియమించినందులకు హర్షము తెలిపుచ్చారు.

రిజిస్టరయిన వైద్యులు తిరిగి ఐదు సంవత్సరములకు ఒకసారి "రెన్యూ" చేయించుకొను విషయము ఆయుర్వేద చట్టమునుండి తొలగింపగలందులకు కృషిచేయ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ మహామండలిని కోరుచూ తీర్మానించినారు.

ఒంగోలు తాలూకా ఆయుర్వేద మండలి వార్షికోత్సవములు స్థానిక పి. వి ఆర్. హైస్కూలులో వైభవముగా జరిగినవి. ఈ సభలకు శ్రీ వి.టి.వి. రామానుజస్వామి అధ్యక్షత వహించిరి.

శ్రీ యస్. పి. యస్. కృష్ణమాచార్యుల ప్రార్థనతో సమావేశము ప్రారంభింపబడెను.

శ్రీ నారాయణం కేశవాచార్యులు సభానాయకులకు సభాఅతిథులకు స్వాగతము చెప్పిరి.

సభాధ్యక్షత వహించిన శ్రీ వి.టి.వి. రామానుజస్వామి మాట్లాడుచూ, ఆయుర్వేద వైద్యములు, ఆర్షసంప్రదాయమనియూ, ఆయుర్వేదమనగా స్వల్పఖర్చుతో ప్రజలకు ఎక్కువసేవ చేయగల యొక విధానమనియూ, ఆయుర్వేదవైద్యులు తమలోని విభేదములు మాని ప్రజలకు ఇతోధిక సేవ యొనర్చుచూ, ఆయుర్వేదవైద్య గౌరవప్రతిష్ఠలు పెంపొందించుటకు కృషిచేయవలయుననియూ, మేల్కొలే సిఫారసులు ఆయుర్వేద వైద్యాభివృద్ధికి దోహదమివ్వలేవేమోననియు, 1952లో జరిగిన అలోపతీ వైద్యసభలకు, అలోపతి డాక్టరు శ్రీ మేల్కొలే అధ్యక్షత వహించినారనియూ, తెలియజేస్తూ ఆయుర్వేదవైద్యము బాగా వైద్యశాస్త్రాన్ని అభ్యసించి, ప్రజలకు తమశక్తికొలది సేవచేయవలసినదిగా వైద్యులను కోరినారు.

తదుపరి ఏలూరు వాస్తవ్యులు శ్రీ పెద్ది వెంకటాచార్యులు శిశుపక్షవాతము- వ్యాధులు ఎచ్చుకారణములు వ్యాధినిర్మూలనోపాయములను గురించి తెలియచేసినారు.

పిమ్మట శ్రీయుతులు వెన్నెల కంటి అప్పారావు, (కావలి), వెంకట సుబ్బయ్య (పీమకుర్తి), కె. సౌడా రెడ్డి (కందుకూరు), గంటా సుబ్బారావు(ఒంగోలు) గారలు ఆయుర్వేద వైద్యవిధాన అభివృద్ధికి మార్గములను సూచించుచూ ఉపన్యసించిరి.

శ్రీ తూములూరి సుబ్బయ్య (ఒంగోలు) ప్రసూతి వైద్యసందర్భములు గ్రామీణ వైద్యుల పాత్రను వివరించారు.

మండలి అధ్యక్షులు శ్రీ వేదాంతం శ్రీనివాసాచార్యులు, శ్రీ చిలకపాటి ఆనందకృష్ణమాచార్యులు గార్లు ఉపన్యసించిరి.

తదుపరి ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్‌చంద్ర శతవధి మాట్లాడుచూ, ప్రభుత్వమువారు ఆసవారిష్టములపై నిర్బంధము పెట్టివారనియు ఈ నిర్బంధము వెంటనే తొలగించ వలయుననీ అన్నారు.

నూతన సంవత్సరమునకు శ్రీయుతులు డా॥ తూములూరి సుబ్బయ్య (అధ్యక్షులు), టి. లక్ష్మయ్య శర్మ, రంగరామాచారి (ఉపాధ్యక్షులు) నారాయణం వెంకటాచారి (ప్రధాన కార్యదర్శి), శ్రీయుతులు నారాయణం కేశవాచార్యులు, టి- సత్యనారాయణమూర్తి, మదనూరు సుందర గురుకులు, కె. సౌడారెడ్డి తెజవాడ రామారావు, స్వర్ణ వెంకటప్పయ్య, ఎందేటి జాలయ్య, నారాయణం వెంకటాచార్యులు తదితరులు కార్యవర్గ సభ్యులుగను కార్యవర్గమునకు ఎన్నుకొనబడిరి.

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు సమస్య

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీచే ఆదివారం అంతిమనిర్ణయం: సభ్యులలో భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, నవం 25

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నేడిక్కడ సమావేశమై ద్విసభ్య నియోజక వర్గాల రద్దు సమస్యపై రెండుగంటలపాటు చర్చ జరిపింది. కాని ఆ విషయమై భిన్నాభిప్రాయాలున్నందున నిర్ణయము ఆదివారానికి వాయిదా పడింది. నెహ్రూ అధ్యక్షత వహించారు. హోంమంత్రి శ్రీ పంత్ కూడ హాజరైనారు. కాని, వారుభయులూ ప్రసంగించలేదు.

ప్రస్తుత ద్విసభ్యనియోజకవర్గాల్ని లీలదీయడానికి ఉద్దేశించిన బిల్లును ప్రభుత్వం రూపొందించినట్లు తెలుస్తున్నది. కాని పార్టీ అభిప్రాయం వెలిబుచ్చులదేవరకూ దానిపైనిర్ణయాన్ని నిలిపి ఉంచారు.

నేటి సమావేశంయి శ్రీ మహావీర త్యాగి తదితరులు ప్రస్తుత పరిస్థితినే కొనసాగించాలన్నారు

ఐదుగురు హరిజనులతోసహా మరో ఏడుగురు ద్విసభ్య నియోజక వర్గాల్ని లీలదీయాలన్నారు. తాము స్వంత కాళ్లపైనే నిలబడగలమని జనరల్ స్థానాలవారి నీడలుగా ఉండటం ఇష్టంలేదని నేడు చర్చలో పాల్గొన్న హరిజన సభ్యులంతా అన్నారు. ఆ ఏర్పాటువలన తమ గౌరవం పెరిగి కులతత్వ నిర్మూలనకు తోడ్పడగలదన్నారు.

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు వలన, కులమత తత్వాలు పెరగగలవని శ్రీ మహావీరత్యాగి అన్నారు.

చిక్కడపల్లి మండల కాంగ్రెస్

హైద్రాబాద్, నవంబరు 25

నవంబర్ 27వ తేదీ సాయంత్రం 7 గంటలకు చిక్కడపల్లి మండల కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మండల కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

కార్మికసంఘాలు సమ్మెసంఘాలు కావాలి

కిర్లంపూడి చక్కెర ఫ్యాక్టరీ కార్మికసంఘ వార్షికోత్సవ సభలో విజ్ఞప్తి

పిఠాపురం, నవం 25

"కార్మిక సంఘాలు కేవలం సమ్మె సంఘాలుగా కాకుండా అశేష నిరక్షరాస్యులకు వైజ్ఞానికోన్నతితోపాటు సమాజోన్నతి కల్గించేవి కావాలి" అని పిఠాపురంలో కిర్లంపూడి సుగర్ మిల్సు స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ శీతవార్షిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ మాడభూషి భావనారాయణ అన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీ బి. యల్. యన్. శాస్త్రి సందేశాలను చదివి వినిపించారు.

కిర్లంపూడి సుగర్ మిల్సు జనరల్ మేనేజరు శ్రీ యస్. అనంత భాస్కరయణ్ మాట్లాడుతూ కార్మికసంఘాలతో తనకు ఆర్థికమైన కొన్ని అభిప్రాయ భేదములున్నా, కార్మిక శ్రేయస్సువిషయంలో అభేదమని అంటూ మానవతోటి సంబంధిత సమస్యలకు సహకార సామ్యవాదమే పరమౌషధమన్నారు" వర్కర్సు మేనేజరు శ్రీ యం. యస్. మాధూర్, మాజీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎ. పి. చలపతిరావు, వడ్లమూరి లక్ష్మణ స్వామి గార్లు మాట్లాడేరు. శ్రీ అవంత్స సోమసుందర్, శ్రీ చెరుకుపాడ వెంకటరత్నం శ్రీ ఎం. వి. శాస్త్రి, ఎం. ఎల్. ఏ., పేకేటి తమ్మిరాజు, ఎం. ఎల్. ఏ. ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ సి వి. కె. రావు ఏకాటికైనా ఏదేశంలోఅయినా ఉత్పత్తికి మూలపురుషులైన కార్మికులే రాజ్యాధినేతలగుట తథ్యమన్నారు.

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ

నెలకొల్పే విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరాలోచిస్తున్నదని లోకసభలో మంత్రి వెల్లడి: విశాఖలోఫ్యాక్టరీసంకల్పంద్రష్ట్యామార్పు

న్యూఢిల్లీ, నవంబరు 25

కొత్తగూడెంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదన విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరాలోచిస్తున్నదని నేడులోకసభలో వాణిజ్య పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ పణికర్ చంద్ర, శ్రీ టి. బి. విఠల్ రావు ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

దీనికి కారణం విశాఖపట్నంలో భారీ ఎరువుఫ్యాక్టరీని నెలకొల్పబూనడమేనని ఆయనన్నారు. ప్రస్తుతం ఐదు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నవనీ, బహుశా ప్రయివేటు వారికి లైసెన్సు యివ్వవచ్చునని ఆయన అన్నారు.

రెండో ఫ్యాక్టరీకి తాను డబ్బు పెట్టగలనేమోనని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ కొత్తగూడెం ఫ్యాక్టరీని తీసుకొనిగాని లేక దాన్నినిర్మించే ప్రయివేటు పార్టీని చూసిగాని తోడ్పడగలరా అని కేంద్రాన్ని అడిగిందనీ ఆయనన్నారు. కేంద్రం ఆ ఫ్యాక్టరీని తీసుకోవాలనుకోవడంలేదనీ అత్యమైతే ఎవరికైనా యివ్వవచ్చునని ఆయనన్నారు.

మరో ఐదు లఘు పరిశ్రమ యూనిట్లు

పక్షంరోజులలో నగరంలో నెలకొల్పబడుతాయని మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ వెల్లడి

హైద్రాబాద్, నవం 25

ఉభయ నగరాలలో ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం తలపెట్టిన పథకంక్రింద వచ్చేరెండు వారాలలో హైద్రాబాద్ నగరంలో మరో ఐదు లఘుపరిశ్రమయూనిట్లు ప్రారంభించబడుతాయని లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నేడొక ఇంటర్వ్యూలో చెప్పారు.

హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలోని వెనుకబడిన ప్రాంతాలలో నిరుద్యోగుల పునరుద్ధరణకు రూ. 10 లక్షల్ని బడ్జెట్‌లో కేటాయించారు. ఆతరువాత యిదేపనికి మరో రూ. 10 లక్షల్ని మంజూరిచేశారు.

ప్రస్తుతం హైద్రాబాద్‌లో ఐదు లఘుపరిశ్రమల యూనిట్లు పనిచేస్తున్నవి. ప్రభుత్వంనగరాలలో అలాంటి వాటిని 21 ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్నది.

ఈ కేంద్రాలలో సుమారు 150 మందికి ఉద్యోగం కల్పించబడింది. ఈ కేంద్రాలలో కుట్టు, ఎంబ్రాయిడరీ మున్నగు పనులు ప్రారంభించబడినవి. మరో 5 వరకు కేంద్రాలు ప్రారంభించబడుతాయి. ఒక విద్రయ పావు కూడా పక్షంరోజులలో ప్రారంభించబడుతుంది. ఈ 5 కేంద్రాలూ 150 మందికి ఉద్యోగాల్ని కల్పిస్తాయి.

ప్రతిపాదిత విద్రయశాలలు యీ కేంద్రాలు ఉత్పత్తిచేసిన వస్తువుల్ని విక్రయిస్తాయని మంత్రి అన్నారు. ప్రభుత్వము మరో రెండు పావుల్ని తెరవడానికి మంజూరి చేసింది. ఈ కేంద్రాలకు మార్కెటింగ్ ప్రతిబంధకంగా ఉండరాదన్నారు.

ఈపథకంక్రింద ఒక రబ్బర్ విద్రయశాలలు ప్రారంభమౌతాయి. రెసిడెన్సీ కోఠీరోడులో హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించనమర్గీలను తాము తీసుకొంటున్నామన్నారు.

పారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ యీకేంద్రాల్ని పర్యవేక్షిస్తుంది. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది.

(ఎ.ఎన్.ఎస్)

మఠంలోవారికీ, బయటి వారికీ కలహం

కటక్, నవం 25

నిన్న మహానది దక్షిణ తీరానికి వెళ్ళేబాట వినియోగంపై గురుతేత్ర మఠంవారికీ, ఆ సమీప షేఖ్‌పుర ప్రాంతంవారికీ మఠం సమీపాన సంఘర్షణ జరిగిన ఫలితంగా నేడు అక్కడ పోలీసులు కావలా ఉన్నారు. నిన్న ఘర్షణలో ఇటికముక్కలు విసరబడినా ఎవరూఅంతగాగాయపడలేదు ఆప్రాంతంలో 144 వ సెక్షన్ నిషేధాజ్ఞల్ని విధించారు. నదికి ప్రక్కన మఠంవారు వేసిన కంచెను షేఖ్‌పురం వారు తొలగించబోగా యీఘర్షణ జరిగింది. పోలీసులు వెంటనేవచ్చి పరిస్థితిని అదుపులో పెట్టారు. ఈమఠం శతవృద్ధ పాగ్గ బాబాది

21 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1961 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

స్టాల్స్ త్వరితముగా బుక్ చేసుకోబడుచున్నవి.

దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేది

30-11-1960

ఉద్యానవన ప్రదర్శన- 1961, ఫిబ్రవరి 1, 2, 3 తేదీలు

కేరళలో వృద్ధాప్య భృతి పథకం

ఏటా 15 లక్షల ఖర్చు

త్రివేంద్రం, నవం 24

కేరళ ప్రభుత్వం నవంబరు 1 నుండి వృద్ధాప్య భృతి పథకాన్ని అమల్లోకి తెచ్చింది.

ఈ వృద్ధాప్య భృతి పథకం ప్రకారం 70సంవత్సరాలు అంతకు పైబడిన వయస్సుగల అంగ వికలురగు వృద్ధులకు నెలకు రు. 15 లు భత్యం యివ్వబడుతుంది. వారు కనీసం కేరళ రాష్ట్రంలో ఏడాదిపాటైనా నివసించినవారై ఉండాలి.

కేరళలో 80 వేల మంది ఇటువంటి వృద్ధులుండగలరని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ ప్రకటించారు. వీరిలో మూడోవంతు అంగ వికలురట. వీరిక్రింద ఏటా 15 లక్షలు ఖర్చు ఉంటుందని ఆయన చెప్పారు.

ప్రతి నెలా యీ అంగ వికలురైన వృద్ధులకు మనియార్డర్ ఖర్చులు భరించుకుంటూ ప్రభుత్వం వారి భత్యాన్ని మనియార్డర్ చేస్తుంటుంది.

ఆల్బర్టు క్రిస్టోఫర్ మృతి

మహాత్ముని అంతరంగిక మిత్రుడు

డర్బన్, నవంబర్ 25

1910 లో దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహోద్యమాన్ని సాగించినప్పుడు మహాత్మాగాంధీని బలపరిచి ఆయన అనుయాయిగా మెలిగిన గాంధీ మిత్రుడు ఆల్బర్టు క్రిస్టోఫర్ (75) తన స్వగృహంలో (గ్రీన్‌వుడ్ పార్క్) నిన్న చనిపోయారు.

వేటాల్ భారతీయ కాంగ్రెస్ దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు. వేటాల్ భారతీయ సంఘానికు ఆయన అధ్యక్షుడుగా పనిచేశారు.

అకాలీలపై బాష్పవాయుప్రయోగం

లోకసభలో వాయిదా తీర్మానాల త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబరు 25

పార్లమెంటు భవనం వద్ద ప్రదర్శనల్ని చెదరగొట్టేటప్పుడు బాష్పవాయువు ప్రయోగించడం మరణాలను గూర్చి మూడు వేళ్లాడిన కొందరు ప్రతిపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలు తేదలచి విసుగురయ్యారు.

శాంతి భద్రతల్ని రక్షించడంలో పోలీసులు చూపిన శ్రద్ధకు అభినందించడం పోయి వాయిదా తీర్మానాలు తెచ్చినందుకు స్పీకర్ మందలించారు. పార్లమెంటు భవనం కాపాడే బాధ్యత తనది అనీ యికపై భవనానికి ఫర్లాంగుదూరంలోపల ఎట్టి ప్రదర్శనలూ అనుమతింపబడవని స్పీకర్ ప్రకటించి వాయిదా తీర్మానాన్ని త్రోసివుచ్చారు.

ప్రజాపార్టీ సమావేశం

రాజమండ్రి, నవం 25

ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ ప్రధాన కార్యదర్శి డా॥ ఎ. వి. నాగేశ్వరరావు యిలా ప్రకటిస్తున్నారు:

"కౌలుదారీబిల్లు, ప్రస్తుత రాజకీయ పరిస్థితి, సంస్థాగత వ్యవహారాలు మున్నగువాటిని పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం ఖైరతాబాద్ చింతల గూడలోని 6-2-647 నంబరుగల శ్రీ పి. పాపారావుఇంట డిసెంబర్ 7వతేది బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది. శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహిస్తారు.

మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల ఎడముగా పెట్టి చదువు అభ్యాసముగలవారైన, లేక అధికముగా వంగి వ్రాయువారైన, మరియు దూరపువస్తువులను కండ్లు చిట్లించి చూచువారైన, లేక దీపమును ఎదురుగా పెట్టి చదువు వ్రాయువారైన ఈ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. ఇట్టి పిల్లలకు క్యాల్షియం లేక పాలు అధికం వాడండి. మరియు వెంటనే ఏ నేత్ర పరీక్షకునితోనైన పరీక్ష చేయించండి.

మేనేజర్ షోరూం:

డాక్టర్ లుఖ్మాన్

(నేత్ర పరీక్షకులు)

జనతా ఆప్టీషియన్

నిజాంపాహిరోడ్

ఫోన్ నెం. 5141 హైదరాబాద్.

స్త్రీలకు పర్దాఏర్పాటు కలదు. కంటిజోడు కొను వారితో ఫీజు తీసికొనబడదు.

కార్తీక సం॥ మార్గశిర శు॥ అష్టమి ఉ 8-30 శతభిషం ప 2-34 రా వ 8-54 మొ: 10-29 వరకు (శాలివాహన శకము: 5-9-1882) 1960 నవంబరు 26 శనివారము

"పాఱెడు నీరెడ త్రెవ్వంగఁ దాఱు బెడిదమైన యెండ దనుకఁగ నివురం బాఱె మదు వంత వేడుక కాఱులు జాలరులు సొచ్చి క్రందు కొనంగన్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 26

శనివారము

సంస్కృతవిద్య

ఈ వారము సంస్కృత విద్యా ప్రచారానికి సంబంధించిన సమావేశాలు కొన్ని మన దేశములో జరిగినవి. సుప్రసిద్ధులైన విద్వాంసులు యీ సమావేశాలలో పాల్గొని సంస్కృత ప్రాధాన్యమును ఉద్ఘాటించుచు ఉపన్యసించియున్నారు. సుమారు పది సంవత్సరాలనుండి మన దేశములో సంస్కృత ప్రచార ఆవశ్యకతను గూర్చి గొప్ప పదవులలోనున్న పెద్దలు అనేకులు పదే పదే తమ ఉపన్యాసాలలోనొక్కి వొక్కి చెప్పుచున్నారు. కేంద్ర ప్రభుత్వము గూడ యీ విషయమై శ్రద్ధతీసికొను చున్నది. కొన్ని ప్రాంతాలలో సంస్కృత విశ్వ విద్యాలయాలు నెలకొల్పబడినవి. కేంద్రప్రభుత్వము ప్రత్యేకముగా ఒక సంస్కృత బోర్డును నియమించి యున్నది. రాష్ట్రపతికిసంస్కృతభాష మిక్కిలి ప్రీతిపాత్రమైనది. రాష్ట్రపతి స్వయముగా సంస్కృతభాషను ప్రోత్సహించు చున్నారు. ఈవిధముగా దేశములో సంస్కృత భాషకు అనేక సంవత్సరాల తరువాత అధికారుల ఆదరణ లభించినదని చెప్పవచ్చును. ఇది మిక్కిలి సంతోషకరమైన సంగతి.

ఈ విధముగా లభించిన ప్రోత్సాహము ఫలితముగా యీ పది సంవత్సరాలలో సంస్కృతభాషా ప్రచారము కొంత జరిగినది. ఇందుకొరకు కొన్ని సంస్థలుగూడ అవతరించి పనిజేయు చున్నవి. కాని వాస్తవముగా మొత్తము దేశములోని సంస్థలను గమనించినచో, వాని సంఖ్య తగినంతగా లేదని యే చెప్పవలెను. కొన్ని సందర్భాలలో మొదటనున్న ఉత్సాహము తరువాతలో పించిన నిదర్శనాలు గూడ కనుపించుచున్నవి. ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరమైన హైదరాబాదులో కొంత కాలము నుండి ఒక సంస్కృత కౌన్సిల్ ప్రశంసనీయముగా పనిచేయుచుండెను. కాని యీ మధ్య యీ సంస్థ కార్యక్రమాలు మందగించినట్లు తెలియుచున్నది. మొదట దీనికి అనుబంధముగా స్థాపితమైన సంస్థలు కొన్ని యిప్పుడు సక్రమముగా పనిచేయుటలేదని తెలియుచున్నది; అలువాలలో సంస్కృత విద్యాలయమును మూసివేయు ప్రమాదముకూడ సంభవించినదని తెలియుచున్నది. సంస్కృత కౌన్సిల్ ఋణగ్రస్తమై సక్రమముగా పనిచేయుట లేదని తెలియుచున్నది. ఈ పరిస్థితి తృప్తికరమైనదికాదు. సంస్థలు సక్రమముగా పనిచేయక పోయినచో, లక్ష్యసాధనకు ప్రతిబంధకము కలుగగలదు. కావున దేశములోని సంస్కృతభాషాప్రచారసంఘాలు గట్టి కట్టుదిట్టాలతో పనిచేయవలసి యుండును. ఇందుకు అవసరమైన యేర్పాటులు జరుగగలవని ఆశించుచున్నాము.

దేశ భాషలకు సంస్కృతము తల్లివంటిదను సత్యము నిర్వివాదాస్పదమైనది. దేశభాషల వికాసము యీనాడు మన అక్కరలలో ముఖ్యమైనది. దేశభాషల వికాసానికి సంస్కృత భాషా వ్యాప్తి అత్యంత ఆవశ్యకము. ఈ దృక్పథముతో మన విద్యాప్రణాళికలు సంస్కృతభాష యొక్క స్థానమును నిర్ణయించవలసి యుండును. ప్రతివారును సంస్కృతము నేర్చుకొన వలసిన అవసరములేదు. భాషారంగములో ఉన్నత విద్యార్జన గావించ దలచిన వారికి సంస్కృతము అవసరమై యుండును. నిజానికి స్వల్పముగా సంస్కృత భాషను అనేకులకు బోధించి, దైనందిన వ్యవహారాలలో నాలుగు మాటలు మాట్లాడగలిగి, వంట యింటి అవసరాలకు సరిపోవు సంస్కృత పాండిత్యమును అసంఖ్యాకులకు కలుగ జేయుట కన్న నిష్ణాతమైన పాండిత్యము కూలంకషమైన విజ్ఞానము కలిగిన కొద్దిమందిని ఉత్పత్తి చేయుట యెక్కువ ప్రయోజనకారి కాగలదని చెప్పవచ్చును. సంస్కృతములో పరిపూర్ణ పాండిత్యము, విజ్ఞానము అంతర్ధానమగుచున్న యీ కాలములో యీ దృష్టితో సంస్కృత భాషా ప్రచారము జరుగవలసి యుండును. సంస్కృతములో ఆయుర్వేదము, జ్యోతిషము, ధర్మశాస్త్రము మొదలైన విజ్ఞాన శాఖలు గలవు. అందుచేత సాహిత్యముతోపాటు, యీ విజ్ఞాన శాఖలలో పరిపూర్ణ పాండిత్యమును ప్రోత్సహించవలసి యుండును.

ఆధునిక కాలములో సంస్కృత భాషలోని సాహిత్యమును విజ్ఞానమును ప్రపంచమునకు జూపించిన గౌరవము విదేశీయులకు చెందుచున్నది. మాక్సుముల్లర్ ప్రభృతులు యీ సందర్భమున సంస్మరణీయులై యున్నారు. కేంద్రమంత్రి డాక్టర్ కేస్కర్ గారు పించిన ఒక ప్రసంగములో యీ విషయమై ప్రస్తావించి ఇండోనీషియా, వియత్నాం, లావోస్ మున్నగు దేశాలలో సంస్కృతమును నేర్చుకొనవలెనను అభిలాష గలవారు పెరుగుచున్నారని చెప్పి, మన దేశములోగూడ యిటువంటి శ్రద్ధ వ్యాప్తి చెందవలెనని ఉద్ఘాటించినారు. ఆకాశవాణి ద్వారా సంస్కృత కార్యక్రమాలను ప్రసారమునకు అవసరమైన సలహాలను, సహాయమును యిచ్చుట కొరకు ప్రసిద్ధ విద్వాంసులైన డాక్టర్ రాఘవన్ గారి అధ్యక్షతన ఒక సంఘముగూడ నియమింపబడినది. భారతీయ సంస్కృతికి, విజ్ఞానమునకు పెన్నిధియైన సంస్కృత భాషా వికాసము సంతృప్తికరముగా జరుగగలదని ఆశించుచున్నాము.

పలకల గ్రామంలో దోపిడి

హైదరాబాద్, నవం 25

బోధన్ తాలూకా పలకల గ్రామములో 22 వ తేదినాడు రామిశెట్టి అనునాతని ఇంటిపై 12 మంది లాఠీలతో వెళ్ళి దౌర్జన్యం జరిపి దోపిడి చేశారు. రు. 2500 విలువగల ఆభరణాలు దొంగిలింపబడ్డాయి.

పోలీసు దర్యాప్తు సాగుతున్నది.

సమితి అధికారులందరి భద్రతకు ఏర్పాట్లు

లియోపాల్డువిల్లీలో యూనో సైన్యాధ్యక్షవర్గం తీవ్ర జాగ్రత్తలు

లియోపాల్డువిల్లీ, నవంబరు 25

ఐక్యరాజ్యసమితికి చెందిన అధికారుల్నిగాని, వ్యక్తుల్నిగాని కాంగో సేనలు ఏమీ చేయకుండా సమితి సైన్యాధ్యక్ష వర్గం తీవ్ర జాగ్రత్తలు తీసుకుంటున్నది. సమితికి చెందిన వారితో ఏమీ జోక్యం వద్దనీ వారినందరినీ విడుదల చేయాల్సిందనీ ప్రెసిడెంట్ కాసవబు కల్నల్ మొబుటుకు ఆదేశం పంపాడట కూడా.

ఐక్యరాజ్యసమితి అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తాచర్యలకు కర్నల్ మొబుటు కొంత ఇబ్బంది పడినట్లు టెలిఫోన్‌మీద బ్రిగేడియర్ రిత్యేతో మాట్లాడినట్లు కూడా తెలుస్తున్నది. తన సేనలను వాపసు రావలసిందనీ నగరంలో తిరుగవలదనీ సమితి వ్యక్తులతో తలవడవలదనీ కర్నల్ మొబుటు ఆదేశాలు పంపాడు. ఐనా తనమాట వినక కొందరు సైనికులు ఇంకా నగరములో తిర్గుతూనే ఉంటున్నారనీ హింసాచర్యలలోపాల్గొంటున్నారనీ మొబుటు స్పష్టంగా ఒప్పుకున్నాడట.

మొబుటు సేనలు దాడి చేసి దౌర్జన్యాలు జరుపుతూయేమోనన్న అనుమానంతో గతరాత్రి శ్రీ రాజేశ్వరదయాళ్, బ్రిగేడియర్ రిత్యేల కుటుంబాలు సమితి కార్యాలయములో గడిపాయి.

కాంగో సంధానసంఘం కాంగోకు వెళ్ళడాని కేమి తనకు అభ్యంతరాలు లేవని కాసవబూ గత రాత్రి న్యూయార్క్‌లో తెలియజేశాడు. ఆతడు వెంటనే ప్యారిస్‌మీదుగా లియొపాల్డువిలికి బయలుదేరాడు. సంధానసంఘం రాకకై ఆతడు స్వయంగా కాంగోలో ఏర్పాట్లు చేయగలడని తెలుస్తున్నది.

సింధునదీ జలాల ఒప్పందంపై చర్చ

లోకసభలో యీ నెల 30 న

న్యూఢిల్లీ, నవం 25

సింధునదీ జలాల ఒప్పందాన్ని గురించి లోకసభవారు నవంబరు 30 న రెండుగంటలపాటు చర్చిస్తారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా లోకసభలో తెలిపారు.

శ్రీ సురేంద్ర మహంతి (గణతంత్ర పరిషత్) ఇంకా ఎక్కువ సమయాన్ని కేటాయించాలన్నారు. స్పీకర్ యీ సూచనను ప్రభుత్వం గుర్తుంచుకోగలదన్నారు.

వచ్చే వారంలోనే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల్ని మరో మూడు సంవత్సరాలు పొడిగించే బిల్లుకూడా సభలో ప్రవేశపెట్టబడుతుంది.

లంబాడా కాలనీలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, నవం 25

నిజామాబాద్ జిల్లా యుజూలే గ్రామంలోని లంబాడా కాలనీలో అగ్నిప్రమాద సందర్భంగా 22 వ తేదీన 6 నెలల పసిపాప మరణించింది. కొన్ని గేదెలు, 17 గుడిసెలుకూడా కాలిపోయాయి. మొత్తం నష్టం రు. 10 వేలు ఉంటుందని అంచనా.

కడప, కర్నూలు జిల్లా పరిషత్తులు

హైదరాబాద్, నవం 25

కడప జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. రమణారెడ్డి ఎన్నికయ్యారు. కర్నూలు జిల్లా పరిషత్తుకు పాణ్యం ప్రాంత ప్రతినిధిగా శ్రీ ఎస్. మునిశేషిరెడ్డి ఎన్నికయ్యారు.

విశాఖపట్నం మున్సిపాల్టీ కంట్రాక్టుల కమిటీ సభ్యుడుగా శ్రీ ఎస్. సూర్యారావు ఎన్నుకోబడ్డారు.

మోడల్ విమానయానంలో కొత్త రికార్డు

పెకింగ్, నవంబర్ 25

రబ్బర్‌తో తయారు చేయబడిన మోడల్ హెలికాప్టర్‌లో పయనించటంలో యిద్దరు చైనా యువకులు ప్రపంచ రికార్డును స్థాపించారు. వారిద్దరూ పెకింగ్‌లోని చైనా ప్రజావిమానయానం స్థిబ్బు సభ్యులు.

22 సంవత్సరాల లియు-లిన్ రబ్బరు మోడల్ హెలికాప్టర్ అక్టోబరు 12వ తేదీన 742.75 మీటర్ల దూరం యెగిరింది. ఇదివరకటి ప్రపంచ రికార్డు 1958 జూలై 27 వ తేదీన 606.1 మీటర్ల దూరం యెగిరిన ఇటాలియన్ కె. పెలిగి చేత స్థాపింపబడింది.

లియు-లిన్ వయస్సువాడేఅయిన యు చో-చిన్‌రోజుల తర్వాత 1212.4 మీటర్ల దూరం యెగిరి మరింతఉన్నత రికార్డును స్థాపించాడు.

ఈయిద్దరు చైనీస్ మోడల్ హెలికాప్టర్ విమానయానకులకు యీరంగంలో ఐదు సంవత్సరాల అనుభవం ఉన్నది.

దేవనాగరి లిపి వాడకం

న్యూఢిల్లీ, నవం 25

ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రస్తుత దేవనాగరిలిపి వాడుక చేస్తున్న సందర్భాలలో సవరించి ఖరారు చేసిన దేవనాగరి లిపిని ఉపయోగించాలని రాష్ట్రప్రభుత్వాలను కోరుతూ అలిపి ఆకారాది క్రమంలో వివరించబడిన ఛార్టులు రాష్ట్రప్రభుత్వాలకు పంపడం జరిగినదనీ దేవనాగరిలిపికి జరిగిన సవరణల దృష్ట్యా హిందీ టైపురైటరు కీబోర్డు కూడా మార్చుచేయబడినదనీ. ఆకొత్త కీబోర్డుతో టైపురైటర్లను తయారు చేసే విషయం ఉత్పత్తిదార్లతో సమాలోచనలు జరపవలసినదిగా కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖను కోరారనీ కేంద్ర సమాచార రేడియోమంత్రి డాక్టరు బి.వి. కేస్కర్ లోకసభలో తెలియజేశారు.

సవరించబడిన లిపి ఆధారంగా కొత్తటైపులను ప్రభుత్వ ముద్రణాలయాలకు సరఫరా చేయవలసినదిగా కేంద్ర నిర్మాణాలు గృహాలు, సరఫరా మంత్రిత్వశాఖను కోరడం జరిగిందని కేరళ, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, అండమాన్, నికోబార్ దీవుల లోని ఆఫీసులలో సవరించబడిన దేవనాగరి లిపిని వీలైనంత ఎక్కువగా వాడుక చేయవలసినదిగా ఆయాపాలకశాఖలు కోరాయనికూడా డాక్టర్ కేస్కర్ చెప్పారు.

తృతీయప్రణాళిక ఆఖరు నాటికి 60 వేల వాణిజ్య శకటాలు

శ్రీ రాజబహదూర్ వివరణ

బొంబాయి, నవం 24

తృతీయ ప్రణాళికా కాలంలో జాతీయం చేయబడిన రోడ్డు రవాణా సర్వీసుకు కేటాయించిన మొత్తం రు. 18 కోట్లకు పరిమితమైనప్పటికీ తృతీయ ప్రణాళికా కాలం ఆఖరుకు 60వేలు వాణిజ్య శకటాలు వుండాలన్న లక్ష్యానికి ప్రణాళికా రచనా సంఘం ఆమోదించినదని కేంద్ర రవాణా కమ్యూనికేషన్సుస్టేటుమంత్రి శ్రీ రాజబహదూర్ రాష్ట్ర రవాణా కమిషనర్లు అఖిల భారత మహాసభను ప్రారంభిస్తూ వెల్లడించారు. ఆ అరవైవేల శకటాలు సిద్ధమైనతరువాత లేక అంతకుముందుగానే రోడ్డు రవాణా పరిశ్రమను అవసరమైనంత వరకూ విస్తరింపచేసేస్థితిలో వుండగలమనీ, అప్పుడువిదేశ ప్రవీణులపైన విదేశమారకం ద్రవ్యంపైన ఆధారపడవలసిన అవసరం వుండదనీ ఆయన చెప్పారు. ఆ పరిశ్రమ ఉత్పత్తి చేసే శకటాలను పూర్తిగా వినియోగించుకునే పరిస్థితులను కల్పించాలనీ. మోటారు రవాణా క్రమబద్ధానికి సంబంధించిన చట్టాన్ని సవరించే బిల్లు వచ్చే బడ్జెటు సమావేశంలో పార్లమెంటులో ప్రవేశపెట్టబడుతుందనీ ఆయన తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో రోడ్డు రవాణా సర్వీసులు అధిక బాధ్యతలను నిర్వహించవలసి వుంటుందని ముఖ్యంగా చిన్న తరహా మధ్యరకం పరిశ్రమల పాత్రను గురించి వివరాలు సేకరించాలనీ, మోటారుబాడ్డ యుగంలో అడుగు పెట్టామనీ, మన పురోభివృద్ధికి మోటారు కార్లు కొలబద్దకావాలని శ్రీ రాజబహదూర్ అన్నారు.

పోలీసు అజ్మాయిషీ జిల్లాల్లో కొద్ది మార్పులు

హైదరాబాద్, నవం 25

పోలీసు పునర్నిర్మాణ పథకం ప్రకారం డిసెంబరు 1 నుండి మెదక్ జిల్లాలోని శంకరంపల్లి ప్రాంతపు 11 గ్రామాలు హైద్రాబాద్ జిల్లాలో కలుపబడతాయి.

ఈ గ్రామాలు చెవెళ్ల పోలీసు స్టేషన్ అజ్మాయిషీ క్రింద ఉంటాయి. శంకరంపల్లి వద్ద ఉన్న పోలీసుస్టేషన్ బాట్‌పోస్టుగా ఉంటుంది. ఇంతకు ముందు యీ స్టేషన్ క్రింద ఉన్న మిగిలిన గ్రామాలకు అజ్మాయిషీ నిమిత్తం మెదక్ జిల్లా ఇంద్రకరన్ గ్రామంలో కొత్త పోలీస్ స్టేషన్ తెరువబడుతుంది.

ఈ పునర్నిర్మాణ పథకం ప్రకారమే హైద్రాబాదు జిల్లా పాపూర్ ప్రాంతపు 9 గ్రామాలు మహాబాద్ పోలీస్ స్టేషనూ మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ పోలీసు అజ్మాయిషీ క్రిందకు వెళ్తాయి. ఈ మార్పు కూడ డిసెంబరు 1 నుండి అమల్లోకి వస్తుంది. పాపూర్ పోలీస్ స్టేషన్ పంపాబాద్ స్టేషన్ బాట్‌పోస్టు అవుతుంది బాలానగర్ బాట్‌పోస్టును అప్‌గ్రేడ్‌చేసి దాని క్రిందికి కొన్ని గ్రామాలు తెస్తారు.

సర్కిల్ హెడ్ క్వార్టర్లును షాబాద్ నుండి చెవెళ్ళకు మారుస్తారు.

కొన్ని నెలల క్రితమే తహసీల్ హెడ్ క్వార్టరును షాబాద్ నుండి చెవెళ్ళకు మార్చారు.

మహిళాభ్యుదయ మండలి స్థాపన

భువనగిరి, నవంబరు 25

మహిళాభ్యుదయ మండలిని భువనగిరిలో 11వ తేదీన శ్రీమతి శ్యామలాదేవి (రాష్ట్ర సాంఘిక సంక్షేమసంఘ అధ్యక్షురాలు) ప్రారంభించారు. శ్రీమతి యోజనగంధి దీనిని స్థాపించిరి. శ్రీమతి జయప్రదాదేవి (స్టేటు బోర్డు మెంబరు నల్లగొండ ఇన్‌చార్జు) స్త్రీల పాత్రచాలా ముఖ్యమైనదనిని ఉపన్యసించిరి. శ్రీమతి సత్యవతి చిన్న మొత్తాల పొదుపుగురించి ఉపన్యసించిరి. శ్రీమతి శారదాదేవి మహిళాభ్యుదయ మండలి స్త్రీల విరామ సమయంలో చాలా తోడ్పడుతుందన్నారు. శ్రీతుమ్మల లక్ష్మారెడ్డి శ్రీ వెంకట పాపిరెడ్డి కూడా ప్రసంగించారు. శ్రీమతి సావిత్రీదేవి పంచాయతీ సమితి సభ్యురాలు కృతజ్ఞతలు తెలిపిరి.

తదుపరి వినోద కార్యక్రమము జరిగినది.

పోర్చుగీసు వలసల్ని గూర్చిన విచిత్రవాదన

ఏ దేశమూ అంగీకరించడం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25

గోవా, తదితర పోర్చుగల్ వలసలు (ఆఫ్రికాలోని) వలసలు కావనీ అవి పోర్చుగల్ రాష్ట్రాలేననీ పోర్చుగీసు ప్రభుత్వం కావించే వాదనను తనకు తెలిసినంతవరకూ ఏదేశమూ అంగీకరించడంలేదని నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

పోర్చుగీసు వాదన అపహాస్యము వంటిదనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ హేంబారువా వేసిన ప్రశ్నకు జవాబిస్తూ సైనిక చర్యలు మినహా తీసుకోతగిన అన్నితరహాల చర్యలనూ ఇండియా పోర్చుగీసు లంకల విషయమై తీసుకొంటున్నదన్నారు.

గోవాసమస్య ఐక్యరాజ్య సమితికి నివేదింపబడలేదనీ అలా నివేదించాలన్న అభిప్రాయంకూడా భారతదేశానికి లేదనీ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ ఒక ప్రశ్నకు జవాబుగా అన్నారు.

పోర్చుగీసువలసల్నిగురించి తక్షణం తెలుపాలని ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘం ఆదేశించినప్పటికీ తోసివుచ్చి ఆ వలసలన్నీ పోర్చుగల్ రాష్ట్రాలుగా చెబుతుంటే భారత ప్రభుత్వం ఆ వాదనను వ్యతిరేకిస్తూ ఏమిచేసిందన్న శ్రీ బారునా ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబునిస్తూ ఆ చర్యలైనా ఐక్యరాజ్య సమితి తీసుకోడానికి ప్రయత్నించవచ్చునన్నారు.

శ్రీ నాథ్ పాయ్‌కు జవాబిస్తూ ఆయన గోవా వ్యవహారాల్లో యీ మధ్య ప్రజాభిప్రాయం మారుతున్నదనీ అమాయిపు పోర్చుగల్‌కు ప్రతికూలంగానే ఉందనీ అన్నారు.

భారతీయులైన గోవా ఖైదీల్ని పోర్చుగల్‌కు మారుస్తున్నారటకదా అన్న శ్రీ రాంసుభాగ్ సింగు ప్రశ్నకు అలా మార్చినవారిలో ఒకరే భారతీయుడద్దీదాన్ని కూడా పోర్చుగీసు ప్రభుత్వం కాదంటున్నదనీ మిగిలిన వారు గోవావారేననీ నెహ్రూ అన్నారు.

పి.ఎస్.పి. స్వతంత్ర పార్టీలపొత్తు

ఉండనేరదని శ్రీ గంగా శరణసిన్హా

అలహాబాద్, నవంబర్ 25

రానున్న జనరల్ ఎన్నికలలో ప్రజా సోషలిస్టుపార్టీ స్వతంత్రపార్టీతో కలిసి ఐక్యఫ్రంట్‌ను ఏర్పాటు చేయబోదని అఖిలభారత పి.ఎస్.పి. మాజీ అధ్యక్షుడు శ్రీ గంగాశరణ సిన్హా (ఎం.పి.) ప్రకటించారు.

రానున్న ఎన్నికలలో పి.ఎస్.పి. బలం పెరుగగలదని శ్రీ సిన్హా అన్నారు.

నిజాంసాగర్ కమ్యూనిటీ అభివృద్ధి ప్రాంతం

జపాన్ పద్ధతి వరిసాగు క్రింద 62 వేల ఎకరాలు

హైద్రాబాదు, నవంబరు 25

నిజాంసాగర్ కమ్యూనిటీఅభివృద్ధి ప్రాంతము క్రింద జపాన్ పద్ధతి వరిసాగు అధికమై 1959-56 లో ఉన్న 39 వేల జపాన్ వరిసాగు ఎకరాల సంఖ్య గతమాసంవాటికి 62 వేల ఎకరాలైంది. ఈజపాన్ వరిసాగు ఎకరాలలో ఫలసాయం మిగిలిన ఎకరాల్లో కన్న 50 శాతము ఎక్కువగా ఉందీ అంటే మామూలుగా 12 మణుగులు పండేచోట 19 మణుగులు పండుతున్నది.

ఇండియా-టిబెట్‌ల పట్ల చైనా విధానం మారాలి

చైనాప్రభుత్వాన్ని పరిగణించడానికి న్యూజీలాండ్ ప్రధాని షరతులు

వెల్లింగ్టన్ (న్యూజీలాండ్), నవం 25

ఇండియాటిబెట్‌లపట్ల చైనా తన విధానాన్ని మార్చుకుంటే తప్ప తన ప్రభుత్వము చైనాను పరిగణించబోదని న్యూజీలాండ్ ప్రధాని వాల్టర్ నాష్ ప్రకటించాడు.

ఫార్మోజాను ఆక్రమించాలన్న చైనా అభిప్రాయంకూడా విరమింపబడాలని నాష్ పేర్కొన్నాడు. చైనా ఫార్మోజాను కబళించే పరిస్థితులలోనే ఉన్నట్లయితే తాను చైనాప్రభుత్వాన్ని గుర్తించబోననీ ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్యత్వాన్ని బలపరచబోననీ అతడు స్పష్టంచేశాడు.

ప్రెసిడెంట్ చాంగ్ కైషేక్‌ను అతని పాలనలోఉన్న ఫార్మోజా ప్రజల్ని కమ్యూనిస్టు చైనా అధీనంచేయడము ఘోరమైన విషయం అవుతుందని నాష్ తెలిపాడు.

సాంఘిక సంక్షేమగోష్ఠి

ప్రధానమంత్రి సందేశం

న్యూఢిల్లీ నవంబరు 25

చండీగఢ్‌లోరేపు జరుగనున్న తృతీయప్రణాళికలో సంక్షేమకృషికి ప్రజాసహకార జాతీయగోష్ఠికిధ్యేయ మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యీ క్రిందసందేశంపంపారు.

చండీగఢ్‌లో యీనెలలో జరుగనున్న సాంఘిక సంక్షేమకృషికి ప్రజాసహకార జాతీయగోష్ఠికిఇతనాతుభాకాంక్షలు. ప్రజాసహకారం లేనిదే సాంఘిక సంక్షేమ పథకం ఎంతపెద్దదైనా విజయవంతం కాజాలదనేది. అందరికి తెలిసినవిషయమే. పంచాయతీ రాజ్యం సమగ్రవర్ధలోకి అడుగులోకి వచ్చిన రాష్ట్రాలనుంచి అందినసమాచారాన్నిబట్టి అక్కడి సాంఘిక సంక్షేమం కార్యక్రమాలన్నిటిలోనూ ప్రజలుభాగస్వామ్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది.

రాకపోకలు

రాష్ట్ర శాసన సభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదులో బయలుదేరి వాల్తేరు వెడతారు. డిసెంబరు 2 వ తేదీన విజయనగరం మహారాజా కళాశాలను సందర్శిస్తారు. 3వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరై 5 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

విద్య, రవాణాశాఖల మంత్రి శ్రీ యస్. బి.పి.పట్టాభిరామారావు, డిసెంబర్ 2 న బయలుదేరి విమానములో విశాఖపట్నం వెళ్ళి, అమరునాడుజరిగే ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవమునకు హాజరవుతారు. 4 వ తేదీన కాకినాడలో జరిగే పాలిటెక్నిక్ భవనాల వార్షికోత్సవంలో పాల్గొన్న తరువాత సామర్లకోటమీదుగా మరునటి రోజుకు హైద్రాబాద్ చేరుతుంటారు.

నాగార్జున సాగర్ ప్రథమ దశ ప్రాజెక్టుద్వారా ఏటా 264 లక్షల రాబడి అవకాశం

హైద్రాబాద్, నవం 25

నాగార్జునసాగర్ ప్రాజెక్టుద్వారా 31 లక్షల ఎకరాలుసాగవుతాయి. ఈ ప్రాజెక్టు నీరు లభించడానికి ఎకరాకు ఏడాదికి 440 రూపాయలు వ్యయమౌతుంది.

ఈ ప్రాజెక్టు క్రింద సాగయ్యే భూములనుండి నీటి తీరువా రేట్లు మాగాణి పంటలకైతే ఎకరాకు 15 రూపాయలు, మెట్టపంటలకైతే 10 రూపాయలు ఉంటుంది.

ఈ రేట్ల వసూలు ద్వారా వచ్చే ఆదాయం ఏటా 264 లక్షలు మెదటి దశ కార్యక్రమం ప్రకారమే అంచనా వేయబడింది. పూర్తి పథకం పూర్తయితే యీ రాబడి అధికం కాగలదు.

పంచాయతీబోర్డుసభ్యుని మృతికి సంతాప సభ

నాగారం, నవం 25

నాగారం గ్రామపంచాయతి బోర్డు సభ్యులు శ్రీ కట్టె వెంటయ్య కుక్కకాటుతో 21వ తేదీన సాయంత్రము మరణించారు. శ్రీ వి. శేరయ్య అధ్యక్షతలో సంతాపసభ జరుపబడి మౌన ప్రార్థన జరుపబడినది.

చిన్మయమిషన్ వారిచే 27 వ

తారీఖున ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 వరకు ప్రశాంతగిర్జీ కోతిలో శ్రీ విష్ణుసహస్రనామార్చనజరుపబడుతుంది. ఆసాయంత్రం 6 గంటలకు సత్సంగం ఉంటుంది.

దివాన్ దేవిడివద్ద 27-11-60 ఆదివారం ఉ॥ 10-0 గం.

గొప్ప వేలం అమ్మకం

పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుప కమ్ములు, గర్డర్లు, జింక్ షీట్లు మరియు పడగొట్టబడిన దేవిడీ నుండి వసూలు చేయబడిన నిర్మాణపు వస్తువులు. ఫర్నీచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు బాగా నడచుచున్న స్థితిలో వున్నట్టి 1936 మోడల్ అడ్లర్ టూరింగ్ మోటారుకారు మరియు ఉపయోగాత్మకమైన వేలాదివస్తువులుగలవు. 26-11-1960 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్, ఫోన్: 5111.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం నవంబర్ 27

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము ప్రహసనం ప్రసంగము సి. రంగాచార్యులు, 7-30 గోవింద రావ్ దంతాలే: ఖయాల్ విభాస్, 7-45 సంగీత శిక్షణ. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్చ్యూయన్స్, 8-35 సుబద్ధ సంగీత్ 8-45 పిల్లలకు కొత్త పాటలు, 9-00 "బచ్పోం కేలియే" 9-30 మాళవికా కానన్: ఖయాల్ జోగియా, 10-00 విస్మిలాఖాన్, బృందం, శహనాయ్, 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్ర జగత్, 1-0 రంగవల్లి, స్త్రీల కార్యక్రమము సేవాసంస్థలతో పరిచయము సర్వీస్ హోమ్ తీరిక సమయాలలో నేను: శ్రోతలపరదాలు ఇష్టాగోష్ఠి మంగళం. 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం చిన్నపిల్లల కార్యక్రమం రారండోయ్ చూసివద్దాం పుస్తకలో కంలో, కాసేపు పుస్తక సమీక్ష. ఎన్. సత్యనారాయణశాస్త్రి, ఇవీ, అవీ 3-00 మారు సంవత్సరాల మన నాటకం రూపక కార్యక్రమము (విజయవాడ మండి రిలే), 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" రాగబంధం నాటిక రచన: డి. సోమనాథశాస్త్రి, లలితసంగీతం, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 మద్రాస్‌లో జరిగిన ఉర్దూ కవిసమ్మేళనం, 8-00 చిత్రసీమ, 8-30 గోవిందరావ్ దన్తాలే: ఖయాల్ విహాగడా, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీ మండి రిలే), 9-45 శంకర రావ్: సితార్ 10-00 గోవిందరావ్ దన్తాలే: ఖయాల్ నటవిహాగ్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 టి. వి. విశ్వనాథన్, 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వయొలిన్, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (499 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము శ్రీనివాస కల్యాణం గొల్ల సుద్దులు, కె. వెంకమ్మ, బృందం నాఅనుభవాలు వేరుశనగ పంట, ప్రకటనలు, వాతావరణము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం భక్తిగీతాలు, 7-30 టి. విశ్వబాధం, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 జాతీయ ప్రసంగ కార్యక్రమములో ప్రసారమైనపోతన్ జోనఫ్ ప్రసంగానికు తెలుగు అనువాదము, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: సూర్యునికి మేలుకొలుపు, 7-00 తె-వా, 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయము; వి. లక్ష్మి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, చిన్నపిల్లల కార్యక్రమము ఏడు సముద్రాలకోట, వాటిక 'బాలవిహార్' చిలకమ్మ పెళ్ళి - పాట మీ శేషేలు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 అన్న వరపు రామస్వామి: 1-00 లలిత సంగీతం, 1-30 వాద్య సంగీతం, టి. ఎస్. రాజరత్నం పిళ్ళై: 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారం

3-00 నూరుసంవత్సరాలమననాటక రంగం, రూపక కార్యక్రమము. 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి, శ్రోతలఉత్తరాలకు జవాబులు, 7-45 లలిత సంగీతము: ఎమ్. సి. నరసరాజు, 8-00 ఎస్. కనకం, 9-00 ఆ-వా, 9-15 లలిత సంగీతం: ఎమ్. సి. నరసరాజు, 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 వాద్య సంగీతం, పాలఘాట్ మణి అయ్యర్: 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గురజాడ జయంతి

వివిధ పోటీ కార్యక్రమాలు

హైద్రాబాద్, నవంబర్ 25

అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యమున 30 నవంబర్ నాడు నగరంలో మహాకవి గురజాడ జయంతి జరుగనున్నది. పలువురు ప్రముఖులు ఉత్సవములో పాల్గొననున్నారు. ఆసందర్భమును పురస్కరించుకొని ఈనెల 26 వ తేదీ మరియు 27 నాడు కళాశాల మరియు ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థినుల కొరకు వక్తృత్వము, వ్యాస రచన, కథానిక, గేయరచన మొదలైన పాటల పోటీలు జరుగును. పోటీ కార్యక్రమాలు న్యూసైన్స్ కళాశాల సమీపానగల నారాయణగూడ బాలుర పాఠశాలలో 26 వ తేదీ మధ్యాహ్నం 2 న్నర గంటలకు ప్రారంభము కాగలవు విద్యార్థి విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని కార్యదర్శి శ్రీ నెల్లుట్ల వేంకటేశ్వరరావు ప్రకటిస్తున్నారు.

మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెసు వ్యవస్థ

(స్వ.వి)

మహబూబ్ నగర్, నవంబరు 25

మహబూబు నగరము తాలూకా కాంగ్రెసు ఎన్నికలు జరిగి ఒక సంవత్సరం కావచ్చినది. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు కార్యాలయాన్ని ఇంతవరకు ఏర్పాటుచేయక పోవడం ఎన్నికలు అయిననాటిమండి నేటివరకు కూడ ఒక్క కార్యవర్గ సమావేశాన్ని పిలువకపోవడం అతివిచిత్రంగా ఉన్నదని తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు అనుకొనుచున్నారు.

జిల్లా అంతటా కాంగ్రెసు సత్యత్వ ఉద్యమం సాగుతున్నది. ఈ జిల్లాలో రెండు గ్రూపులుఉండిన సంగతి జిల్లా వాసులకు తెలియనిదికాదు. ఈ2 గ్రూపులు ఒకరికంటె ఒకరు కాంగ్రెసు మెంబరుషిప్ ఎక్కువ చేయాలని ఆతురత పడుచున్నట్లు తెలుస్తున్నది. కొల్లాపురం, గద్వాల్ నాగర్ కర్నూలు, వనపర్తి ఆత్మకూరు తాలూకాలలో ఇతర తాలూకాల కన్న విరివిగా కాంగ్రెసుసభ్యులను చేర్పించుచున్నట్లు తెలియుచున్నది.

శ్రీరామ క్రతువును గూర్చి రాష్ట్రపతికి విన్నపం

న్యూఢిల్లీ, నవంబర్ 25

మానవుడు భౌతిక వాంఛల విడనాడి ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందినానాడే దేశం సర్వతోముఖ వికాసం పొందుతుందని అందుకు అందరూ కృషి చేయాలనియు, ధర్మ రక్షణ నాడూ, నేడూపాలకులపైననే ఆధారపడివుందని, పాలకులు చేసే శాసనాలు ధర్మ రక్షణకు ఉపకరించాలని యజ్ఞాచార్య శ్రీమాన్ తంయ్యాల వెంకటరామ నర్సింహాచార్యులు (వరంగల్) రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను సందర్శించి విజ్ఞప్తి చేశారు.

వీరు ఆంధ్రుల ఆరాధ్య దైవమైన భద్రాద్రిరాముని సన్నిధిలో శ్రీరామ నవమికి శ్రీరామ మహాయజ్ఞముచేయసంకల్పించారు. గత14వ తేదీన వరంగల్ నుండి బయలుదేరి ఝాన్సీలో జరుగుచున్న గాయత్రీ మహా యజ్ఞానికి హాజరై అక్కడి నుండి 16వ, తేదీన కొత్తఢిల్లీ చేరుకొన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పల్లెర్ల హనుమంతరావు వెంటరాగా లోకసభ అధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగార్ని సందర్శించి శ్రీరామ మహా యజ్ఞానికి ప్రారంభకులుగా ఆహ్వానించారు. కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని కూడా కలిసి వారికి యజ్ఞ వివరాలను తెలియజేశారు.

22వ, తేదీ ఉదయం రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతిని సందర్శించారు. యజ్ఞాచార్యుల వారి వెంట శ్రీ టి. వై. నరసింహాచార్యులు (జన ధర్మ జాతీయ తెలుగు వార పత్రిక వరంగల్ సహాయ సంపాదకులు) కూడా ఉన్నారు. వీరు రాష్ట్రపతికి శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవములు సందర్భంగా ప్రచురించి ప్రత్యేక సంచికను సమర్పించారు. రాష్ట్రపతి ఆక్షేత్రాన్ని తాము సందర్శించామని అది పవిత్రక్షేత్రమని అచట ప్రశాంత వాతావరణము తమ్ము ముగ్ధుల్ని చేసిందని అన్నారు.

అబ్బాయిపాలెం సమితి ఉపాధ్యక్షుని అరెస్టు

మహబూబాబాద్, నవంబరు 25

తానంచెర్ల నివాసి శ్రీతట్టిలచ్చయ్యను హత్యచేశారన్న నేరంపై అదే గ్రామవాసులయిన శ్రీయుతులు రామనహాయం దామోదర రెడ్డి (అబ్బాయపాలెం పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు) రామనహాయం రఘోత్తమరెడ్డి, రామమోహనరెడ్డిలను నెల్లికదూరు పోలీసులు మొన్న సాయంత్రము అరెస్టు చేశారు. శ్రీరామరెడ్డికోసం యింకా పోలీసులు అన్వేషిస్తున్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ప్రత్యేకంగా బసచేసి యున్నారు.

పదవులు వెంటరావు, ప్రజాసేవే శాశ్వతంగా నిలుస్తుంది

మర్యాల గ్రామంలో నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షుని ఉద్బోధ

(మా. వి.)

మర్యాల, నవం 25

భువనగిరి తాలూకా, తుర్కపల్లి నాన్ బ్లాక్ ప్రాంతములోని మర్యాల గ్రామములో నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఒక పశువుల సంతకు ప్రారంభోత్సవము చేశారు. వేలాది ప్రజానీకము మరియు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మారెడ్డి నాన్ బ్లాక్ ప్రతినిధి శ్రీ రామకృష్ణారెడ్డి మొదలగు వారు శ్రీ జి. యస్. రెడ్డికి అఖండమైన స్వాగతమిచ్చారు. శ్రీ జి. యస్. రెడ్డి స్థానికములోని హనుమాన్ దేవాలయములో తీర్థప్రసాదములు స్వీకరించారు

తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మారెడ్డి అధ్యక్షతలో ఒక బహిరంగ సమావేశము యేర్పాటు చేయబడినది. యీ సభలో శ్రీ లక్ష్మారెడ్డి స్వాగతోపన్యాసము యిస్తూ నల్లగొండ జిల్లా అభివృద్ధికి అవిరళమైన సేవ చేస్తున్న నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు యీ సంతకు ప్రారంభోత్సవము చేయటము లాచా సుదినమని పేర్కొన్నారు.

ప్రారంభోపన్యాసములో శ్రీ జి. యస్. రెడ్డి, "యీ గ్రామప్రజలు మారుమూల ప్రాంతములోనున్న అభివృద్ధి కార్యక్రమాలపై అంతులేని శ్రద్ధను ప్రదర్శించటము చాలా సంతోషింపదగిన విషయమన్నారు. భువనగిరి ప్రాంతములోని కాంగ్రెసు కార్యకర్తలు ప్రజాసేవలో లీనమై ప్రజలలో అభివృద్ధికర చైతన్యమును, వృద్ధిపరచుటకు చాలా అభిలషింపవలసిన విషయమన్నారు. కాంగ్రెసు కార్యకర్తల నుద్దేశిస్తూ పదవులు శాశ్వతమైనవి కావు. కనుకనే పదవులు మనవెంటరావు. పదవులలో వుండి మనము చేసిన ప్రజాసేవే ప్రపంచములో శాశ్వతముగా నిలుస్తుంది. అప్పుడే అధికారానికి గౌరవము, విలువ, యేర్పడుతుందన్నారు. జిల్లాలో మాధ్యమిక పాఠశాలలకు ఏ విధమయిన మరకులు లేకుండా ఏర్పాటు చేయుటకు అవకాశము కల్పించ బడుతుందన్నారు. పల్లె ప్రాంతాలలో సంచారక వైద్యశాలలు అధికముచేయాలా లేక యీ బాధ్యతలను పంచాయతీ కమిటీలకు అప్పజెప్పాలా అనే అంశము పరిశీలనలో వున్నదన్నారు. ప్రస్తుతము జిల్లాలో రెండు పశు వైద్యశాలలు యేర్పాటు చేయబడినవి. ఇంకా నాలుగు పశువైద్యశాలల ఏర్పాటుకు సంకల్పములో యున్నారు.

తదుపరి తాలూకా కాంగ్రెసు నాయకులు శ్రీ కూచిరెడ్డి, శ్రీ పున్నారెడ్డి మొదలగువారు ప్రసంగించిన తదుపరి ఒక వైజ్ఞానికి ప్రదర్శన కూడ జరిగినది.

మహిళా మండలి స్థాపన

నల్లగొండ తాలూకా నారాయణపురం పంచాయతీ సమితి, మునుగోడు ప్రాంత గ్రామ సేవిక కుమారి డి. రాజమణి మహిళా మండలికి జనగ్రామములో ఎన్నికలు జరిపి ఈ క్రింద ఉదహరించినవారు కార్యవర్గానికి ఎన్నికైనట్లు కుమారి డి. రాజమణి తెలియచేయుచున్నది. శ్రీమతి జె. ధనమ్మ (అధ్యక్షురాలు) శ్రీమతి సావిత్రమ్మ (ఉపాధ్యక్షురాలు) శ్రీమతి తిర్పతమ్మ (కార్యదర్శిని) శ్రీమతి అనసూయి (గ్రామలక్ష్మి) మరి 26 మంది సభ్యురాండ్రు.

సోలీపురం గ్రామంలో బాలల దినోత్సవం

నారాయణ పురం పంచాయతి సమితి విలేజ్ లెవల్ వర్కర్ శ్రీ మహమ్మద్ మౌలానా, గ్రామసేవిక కుమారి డి. రాజమణి 14వ నవంబర్ శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం మరియు బాలల దినోత్సవం సందర్భంలో సోలీపురం గ్రామంలో విద్యావశ్యకత అను విషయంపై ప్రసంగించి స్థానిక పాఠశాలలో 26 బాలబాలికలను చేర్పించారు. వీరికి కుమారి డి. రాజమణిచే పలక బలపములు పంచిపెట్టిన తర్వాత దేశ సౌభాగ్యానికి పురుషుల, స్త్రీల సమష్టి కృషి అవసరం. మహిళలు కూడా దేశాభ్యుదయ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర వహించాలని ఆమె కోరినది.

హరిజన హాస్టలుకు భూమి విరాళం

ఖమ్మం, నవం 25

వైరాలోని "అక్కినేని నాగేశ్వరరావు హరిజన హాస్టలు" నిమిత్తం ఆ గ్రామనివాసి శ్రీ నంబూరి కాంతారావు ఒక ఎకరం నేలను విరాళంగా ఇచ్చారు. గత రెండేళ్ళుగా యీ హాస్టలు విజయవంతంగా నడుపబడుతున్నది.

భువనగిరి క్లబ్ లాట్రీ ఫలితాలు

భువనగిరి, నవం 25

భువనగిరి క్లబ్ లాటరీ డ్రా నవంబరు 14 న జరిగి యీ దిగువ ఫలితాలు ప్రకటింపబడ్డాయి:

ప్రథమ బహుమతి (ఒక రేడియో.) 2716 శ్రీ వీరారెడ్డి కేరాఫ్ టాకా గుండ్లగూడ.

ద్వితీయ బహుమతి: (ఒక సైకిల్) 529 శ్రీ యం. గోపాల్ కిషన్ కేరాఫ్ బి యల్. నర్సింహారావు రాయిగిరు.

తృతీయ బహుమతి: (ఒక సింగర్ ఇంజన్) 1393 శ్రీ షేక్ దస్తగీరు, ప్ర.ఉ. ముక్తాపురము, తా॥ భువనగిరి.

నాల్గవబహుమతులు పది (ఒక్కొక్కరికి ఇత్తడి ఒక బకిటు) 3.27 3012 774 1357 4706 2664 319 470 380 220.

అయిదవ బహుమతులు ఇరవై (ప్రతి ఒక్కరికి రూ. 10-0-0) 4727 3813 5.07 2318 257 1854 2971 16 4 1749 2666 858 2377 648 173 3458 1945 2296 73 847 1143.

ఆరవ బహుమతులు యాభై. ప్రతి ఒక్కరికి రూ. 5-0-0) 12.5 1350 4004 182 2297 1160 3144 3025 2205 1800 2915 285 4670 3912 3757 402 3112 207 3193 3263 2925 3.86 316 4 69 4565 1548 886 2244 2691 3762 13.8 2346 737 2342 28.3 2620 2926 2747 2927 3886 4652 751 3426 633 2717 758 2931 2380 829 4280.

పాణేబన వాసపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఇన్కంటాక్స్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 25

(క్వింటల్ ధరలు)

	రు.	న.	రు.	న
నానకరాంలు	50-10		54-40	
గర్కలు	41-90		44-60	
పాలకుర్లు	50-10		60-75	
24 నంబర్లు	65-20		66-90	
బంగారుతీగెలు	60-70		65-20	
గుజ్జలు	60-70		62-50	
గొప్పెలియ్యం	39-80		48-70	
కుసుమలియ్యం	58-10		59-50	
దొడ్డు లియ్యం	49-10		50-90	
నెంబర్లు గో॥	51-80		55-80	
సాంబర్లు				
కొత్తసాంబర్లు	64-10		72-80	
నూకలు	29-40		40-10	
వరంగల్ సాం॥				
జన్నిగోధుమలు	58-00		63-00	
కుస్కులు	60-00		68-00	
కందులు పెద్దవి	36-00		42-00	
కందులు చిన్నవి	80-00		86-00	
మినుములు	40-00		46-50	
పెసలు	37-00		45-00	
తెల్లం గొ॥	37-50		44-00	
పెసళ్ళు గొ॥	40-00		44-00	
తెల్లజొన్నలు	43-00		47-88	
పచ్చజొన్నలు	82-00		84-75	
మిరపకాయలు	120-00		200-00	
పసుపు	108-00		106-00	
ఉల్లిగడ్డ గొ॥	16-00		23-00	
చింతపండు గొ॥	50-00		90-00	
నల్లపులువలు	87-00		98-00	
తెల్లమువ్వులు	100-00		110-00	
నల్లలు	40-25			
పెద్ద కందిపప్పు	63-50		67-87	
చిన్న కందిపప్పు	58-58		58-05	
శెనగపప్పు	54-48		55-87	
పెసరపప్పు	58-00		60-78	
మినుపపప్పు	62-52		64-80	
ఆముదాలు	66-00		68-00	
లంకపిండి	41-10		42-00	
ఇలాచిదాన చి॥	70-00		75-00	
యెర్రనువ్వులు	100-00		105-00	
యెర్ర బొబ్బర్లు	49-00		51-00	
పల్కునూనె	187-50			
తర్పతి గోధుమలు	64-00		63-00	
లంకపప్పులు	36-62		38-40	
యెర్రగోధుమలు	52-00		56-75	
ధనియాలు	105-00		114-00	
అల్లం				
యెల్లిగడ్డ	25-00		51-00	

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4930

హైద్రాబాద్, నవం 24

బంగారం	185 00
ఆర్నోక్ ఫిన్స్	185 25
సవరన్	90.00
వెండి 100 తు॥	226 00
చిల్లర	2.28

నేను దర్శించండి

మదీనా ఆక్షన్ హాల్ మదీనా బిల్డింగ్ ఫర్నీచర్, క్రాకరీ, కట్లరీ, పత్రంజీలు, టేకుకర్ర బటన్ నాలిదార్, గాడ్రేజ్, పాఠశాల బండలు మరి ఇతర సామానులు మున్నగువాటి హోల్‌సేలుగాగలరు.

మొహమ్మద్ మహబూబ్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్
ఆక్షనీర్స్.

కావలెను

మా ప్రెస్సులో పనిచేయుటకు మంచి అనుభవము గల తెలుగు కంపాజిటర్లు కావలెను.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

విశాఖపట్నం మున్సిపల్ కార్యాలయం
వ్యాపారస్తులకు మంచితరుణము

వేలము అమ్మకం

విశాఖపట్నం నగర మున్సిపల్ సీమలో వర్తకాక్ వుమర్ బాగ్‌లో గ్రెయిన్ మార్కెట్ దుకాణములు గోడౌన్‌లు నిర్మించుటకుగాను వేలం వేయబడిన ప్లాట్లు మినహా మిగతా ప్లాట్లు ఆదివారము 4-12-1960 గంటలు 11 ఉదయం బహిరంగమైన వేలంలో అమ్మబడును. వేలం షరతులు వేలం సమయమున తెలియపర్చబడును. వివరములు దిగువ చిరునామాతో సంప్రదించండి. హైద్రాబాద్ నగరానికి, విశాఖపట్నం 48 మైళ్ళదూరము మాత్రమే.

ప్రెసిడెంటు,
టౌన్ మున్సిపాలిటీ విశాఖపట్నం.

టెండర్ నోటీసు

మా కన్స్ట్రక్షన్ ఫ్యాక్టరీకి స్క్రిమ్మ్‌డ్డు పాలపొడి 4000 పౌనులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వేర్కొనబడే రేట్లు మా కన్స్ట్రక్షన్ ఫ్యాక్టరీ ఆజామాబాద్, హైద్రాబాద్‌కు అందజేసే పద్ధతి మీద వుండవలెను. టెండరుదార్లు మొత్తము విలువమీద 2½ శాతము డిపాజిట్‌గా చెల్లించినయెడల టెండర్లు అంగీకరించబడును. ఈ డిపాజిట్ పైకము సప్లయి పూర్తిచేసిన తరువాత వాపసు చెల్లించబడును.

టెండరు పంపుటకు ఆఖరి తేది. 5-12-1960 టెండర్లు పర్చేజ్ ఆఫీసర్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్ అడ్రసుకు పంపుచూ కవరుపైన "స్క్రిమ్మ్‌డ్డు పాలపొడి సప్లయికి టెండరు" అని పేర్కొనవలెను.

ఫతేమైదాన్ రోడ్
హైద్రాబాద్ (ఆం-ప్ర)
పర్చేజ్ ఆఫీసర్,
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

4 వ సంయుక్త వారము

తల్లివాతకు బలియై సంఘం పాదాలక్రింద నలిగిపోయిన స్త్రీ గాథ.

సారథీ స్టూడియో వారి

కుంకుమ రేఖ

దీపక్ — హైద్రాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
శ్రీనివాస్ — వరంగల్

నేడు 3 ఆటలు: 3-00, 6-15 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Nima) —నవయుగ రిలీజ్.

17 వ సంయుక్త వారం

పి. వి. వి. యస్. యమ్. వారి

భక్తి విక్రమార్క

రీగల్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

— అమర్ పిక్చర్స్ విడుదల.

(Nima)

4 వ సంయుక్త వారము

జి. వి. ఎస్ ప్రొడక్షన్స్

భక్త రఘునాథ్

(తెలుగు)

(పూరీ జగన్నాథ మాహాత్మ్యం

సాగర్ చిత్రా
హైద్రాబాదు సికింద్రాబాదు
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

లక్ష్మి - వరంగల్
మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

(Trupix)

14వ సంయుక్త వారము

శ్రీ విశ్వభారతి ఫిలిమ్స్

బర్సాత్ కి రాత్

అశోక్ మనోహర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

దివాన్ దేవిడివద్ద 27-11-60 ఆదివారం ఉ॥ 10-0 గం.

గొప్ప వేలం అమ్మకం

పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుప కమ్ములు, గర్డర్లు, జింక్ షీట్లు మరియు పడగొట్టబడిన దేవిడీ నుండి వసూలు చేయబడిన నిర్మాణపు వస్తువులు. ఫర్నీచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు బాగా నడచుచున్న స్థితిలో వున్నట్టి 1936 మోడల్ అడ్లర్ టూరింగ్ మోటారుకారు మరియు ఉపయోగాత్మకమైన వేలాదివస్తువులుగలవు. 26-11-1960 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్, ఫోన్: 5111.

బాధాకరమును హేయకరము అగు తామర ఇతర చర్మ వ్యాధులను పోగొట్టుకొండి శరీరమంతటా అవి పాకిపోవచ్చు

తామర, తీటలు-దురదలు, మేహ తామరలు వంటివి అంటువ్యాధులు. కుటుంబంలో ఇతరులకు కూడా రావచ్చు. అమృతాంజన్ లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంటు అట్టి చర్మవ్యాధులను శీఘ్రముగా నిరపాయకరంగా నివారించును. అమృతాంజన్ లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ ఇంట్లో అందుబాటుగా ఉంచుకోండి.

అమృతాంజనము లిమిటెడ్ వారి
రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్
అమృతాంజన లిమిటెడ్
14/15, ఎక్ దర్బ్ రోడ్డు, మద్రాస-4
బొంబాయి-1, కలకత్తా-1; న్యూ ఢిల్లీ

MVT AM-R1158

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

నెం. 32/11/1960/Catg./KZJ/2.

1-1-1960 నుంచి మూడు నెలల వరకు కాజీపేట స్టేషన్ వద్ద కాజీపేట కేటరింగ్ యూనిట్‌కు యూనిఫారములు ఉతుకుటకు మరియు ఇస్త్రీకి వస్తువుల సప్లైదారుకు నిర్ణీతఫారములపై టెండర్లు కోరబడుచున్నవి. టెండరుఫారములు డివిజనల్ సూపరింటెండెంటు (కేటరింగ్) సికింద్రాబాద్ వారి కార్యాలయము నుంచి సెట్టు ఒకటికి రు. 2/- స్వయముగా గాని, పోస్టుద్వారాగాని తెల్లించి పొందవచ్చును.

వివరము	కంట్రాక్టు అంచనా విలువ రు.
1. ముడి దినుసులు (బియ్యము, పప్పులు వగైరా)	18,500
2. టేబిల్ లెన్న	1,000
3. మాంసాహార ద్రవ్యములు (గ్రుడ్లు, చేపలు, కోళ్ళు, మాంసము)	3,500
4. డబ్బాలలో నిల్వచేసిన పదార్థములు	2,000
5. స్వచ్ఛమైన నెయ్యి (అగ్‌మార్క్)	250
6. శీతల ఉత్పత్తులు (రొట్టె, బన్, నాన్‌ఖటై వగైరా)	3,000
7. వంటరెఱకు, బొగ్గు, సాఫ్ట్‌కోక్	2,700
8. ఉల్లి, ఆలుగడ్డలు	2,000
9. రిపైండ్ వల్లీలనూనె	3,000
10. పాలు- పెరుగు	6,000

టెండరుఫారములు పోస్టుద్వారా కోరువారు ఏ పదార్థముల సప్లైకి టెండరుఫారము కావలయునో వివరిస్తూ పూర్తి పేరు చిరునామా తెలుపవలెను. నమూనాలతో పాటు టెండరు ఫారములు సీల్డుకవరులలో పంపవలెను. డివిజనల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) సికింద్రాబాద్ వారి ఆఫీసులో టెండర్లు చేరవలసిన ఆఖరు తేది 7-12-1960. 6-12-1960 వరకు ప్రతి పనిరోజున గం 14-00 వరకు మాత్రమే టెండరుఫారములు సప్లై చేయబడును. టెండర్లు 7-12-1960 (బుధవారం) న గం. 11-00 వరకు స్వీకరింపబడి గం. 11-15 లకు తెరువబడును.

డివిజనల్ సూపరింటెండెంట్.

టెండర్ నోటీసు

మా షుక్కర్‌నగర్ ఫ్యాక్టరీనుండి, హైద్రాబాద్, సికింద్రాబాదు, వరంగల్, కరీంనగర్, మంచిర్యాల్, గుల్బర్గా, యాదగిరిలలోని మా గోదాములకు 15-12-1960 నుండి ఒక సంవత్సరమునకు చక్కెర రవాణా చేయుటకు విడివిడిగా, అన్ని ప్రదేశములకు లేక ఏ ఒక్క ప్రదేశమునకైన సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కొటేషన్‌లో షుక్కర్‌నగర్‌నుండి, చేర్పవలసిన ప్రదేశమునకు సుమారు 100 కిలోగ్రాముల చక్కెరగల ప్రతిబస్తాకు మరియు చేర్చిన ప్రదేశమున దిగుమతి ఛార్జీలుకలిపి పేర్కొనవలెను.

జిల్లాలలోని ప్రతి మార్గమునకు రు. 1,500/- మరియు హైద్రాబాద

తృతీయప్రణాళికా కాలంలో బొగ్గుఉత్పత్తి

బొగ్గువ్యవహారాల మండలిచే ప్రయివేటు ప్రభుత్వరంగాల లక్ష్యాల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 25

తృతీయ ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నవంబరు 28నఇక్కడ జరిగే భారతబొగ్గు వ్యవహారాల మండలి సమావేశంలో సవివరంగా సమీక్షించబడుతుంది. కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనశాఖల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఆధ్యక్షతకు అధ్యక్షత వహిస్తారు. ఉత్పత్తి విషయంలో ప్రభుత్వ, ప్రయివేటురంగాల కేటాయింపులనుకూడా ఆ సమావేశం చర్చిస్తుంది.

ఉక్కు, ఫెర్మల్ విద్యుచ్ఛక్తి, రైల్వేలకు సిద్ధపరచిన లక్ష్యాల ఆధారంగా తృతీయప్రణాళిక ఆఖరుకు 97 మిలియనుటన్నుల బొగ్గు అవసరంకాగలదు. ద్వితీయ ప్రణాళిక లక్ష్యమైన 60మిలియనుటన్నులకంటె అదనముగా 37 మిలియనుటన్నుల బొగ్గుఉత్పత్తి కావలసివుంటుంది.

భారతబొగ్గు వ్యవహారాల మండలి కాలూకు వివిధ సంఘాలు, ఇంధన వ్యవహారాల సంఘం నివేదికలను కూడా చర్చిస్తారు. భారతబొగ్గు వ్యవహారాల మండలి 1956లో నెలకొల్పబడింది. భారతదేశంలో బొగ్గుసంపద అభివృద్ధి, వినియోగం మొదలైన అంశాలనుగురించి సమీక్షలు. పరిశీలనలు ఈమండలిజరుపుతుంది, అందుకు సంబంధించిన కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి ప్రతినిధులూ ప్రయివేటు పరిశ్రమలోని ప్రైవేటు రంగ ప్రతినిధులు ఆమండలిలో సభ్యులుగా వున్నారు.

నేటిరాత్రి నేటిరాత్రి

కన్‌వర్ కళామందిర్స్:

దిల్ భీ తేరా హంభీ తేరే

కథ: ఉపాకిరణ్, బాల్‌రాజ్ మాటలు: సవోని, దర్శేందర్ మోహన్ ఫోటో, టన్‌టన్, నూతన కారథి. ఆమాన్.

దర్శకత్వం: ఎ. హింగోరా

సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

లిబర్టీ ప్రకాష్ హైదరాబాద్.

నగరములో నూతన థియేటరు మంగళ్‌హాట్-హైదరాబాద్.

ఆటలు: 3.30, 6.30, 9.30.

బ్లాగి డిస్ట్రిబ్యూటర్స్.

Trupix.

శ్రీ పొట్టిశ్రీరాములు జయంతి

ఆర్యా!

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మబలిదానముతో ఆంధ్రులకు స్వరాష్ట్రం మన్నినది. అట్టి మహనీయునికి ఆంధ్రులు సదా ఋణపడి యుందురు.

శ్రీరాములుగారు ది. 1901 సం॥ మార్చి 15వతేదీకి సరియగు శార్వరి సం॥ ఫాల్గుణ బహుళ ఏకాదశినాడు ఉద్భవించిరి. ఈయేడాతని జయంతి ది.18వమార్చినాడు రానున్నది. అప్పటికి శ్రీరాములుగారికిఅరవై యేండ్లు నిండును. గావున ఆరోజే అతని పట్టి పూర్తిగాగూడ భావింపదగును.

కొంతకాలముగ్గ శ్రీరాములుగారి జయంతి ఉత్సవము లచ్చటచ్చట ఆంధ్రులు జరుపుకొనుచున్నారు. మూడేండ్లు మన రాష్ట్ర ప్రభుత్వమును అతని గౌరవార్థ మొక దినమును తగ్గించి వైచిరి. ఇదెంతయు శ్రీరాములు గారి గౌరవమునకును, ఆంధ్రుల మర్యాదకును భంగకరమని పలువురు భావించుచు, ప్రభుత్వమునకు విజ్ఞప్తులు బంపుకొనియుంటిమి. కాని 1961 సం॥ వు సెలవు దినములజాబితాలోగూడ యీ శ్రీరాములు జయంతి చేర్చబడలేదు. ఇదెంతయు శోచనీయము.

శ్రీరాములుగారి పేరిట చెన్నపురిలో నొక కేంద్ర స్మారక సంఘమును, కలకత్తా మున్నగు స్థలములలో స్థానిక సంఘములు, నిధులును ఉన్నటుల నిందును. మన రాష్ట్ర ప్రభుత్వముగూడ అతని నామమును చిరస్థాయి యొనర్చుటకు సిద్ధముగ నున్నటుల్ అమర్ధ వార్తలు వచ్చినవి. ఈమున్నగు ప్రయత్నము లన్నియు వెన్వెంటనే త్రోడికరించి, వచ్చే రెండు మూడు నెలలలో తగు కృషి యొనర్చినచో రానున్న పట్టిపూర్తినాటికైనను యీ ప్రయత్నము లన్నియు ఒకకొలికి రాగలవన్నిడోచును.

ఇప్పుడు జరుగవలసిన పనులనొక్క సారి మహాజనులకు జ్ఞాపకపరచుట యవసరము. (1) చెన్నపురిలో యాతని తపోనిలయమును, ఆంధ్రులకు పవిత్రయాత్రాస్థలముగ జేయుట. (2) ఆంధ్రాంగ్లములందును, హిందీ తదితర భాషలలోను అతని జీవితచరిత్ర వచ్చొత్తించి, ప్రచురింపించుట. (3) మద్రాసు, హైదరాబాదు, విజయవాడ మున్నగు ఆంధ్రనగరములలో అతని శిలావిగ్రహములను ప్రతిష్ఠింపించుట. (4) శ్రీరాములు జయంతిని రాష్ట్రప్రభుత్వ సెలవు దినముగా నంగీకరింప జేయుట. (5) 18-3-61 తేదీన రానున్న అతని పట్టిపూర్తి ఉత్సవములుఊరూరవిరివిగజరిపించుట

ఈ మున్నగు పనులను చురుకుగా జరిపించుటకై, కేంద్ర స్మారకసంఘం వారును, తదితర ప్రజాసంస్థలును అభిమానులును, వెంటనే పూనుకొనుట యవసరము.

ఇందు శ్రీరాములుజయంతి సెలవు దినముగ ప్రకటించుట న్యాయము, అవసరమని మహాజనులు, వ్యక్తిగతముగను, సాముదాయకముగమ వెంటనే మన ముఖ్యమంత్రికి (హైదరాబాదు) కనీసమొక కార్డుమీదనైనను విజ్ఞప్తులను బంపుట మంచిది. ఇట్లు,

అమలాపురం 28-11-1960 | గుమ్మిడిదల వెంకటసుబ్బారావు, అధ్యక్షులు. ఆంధ్రమహాజన సభ.

ఆకాశవాణి భక్తిరంజని పోగ్రాములు

ఆర్యా!

"భక్తిరంజని" అనుపేర ఆకాశవాణి (ఆలిండియా రేడియో) యందు ప్రతిరోజు ఉదయమున ఒకప్రోగ్రాము జరుగుచున్నది. భక్తిరంజనిపేరున సంప్రదాయములు అన్యథా యగుచుండ ప్రోగ్రాము నిర్ణాయకులు నిర్లక్ష్యము చేయుటకు కారణము తెలియకున్నది.

ఈరోజు (26-11-60 తేది) ఉదయం 8-40 మొదలు జరిగిన "భక్తిరంజని" కార్యక్రమములో (1) "జయజయ వైష్ణవిదుర్గే" (2) "జయజయ రమానాథ" అను రెండుతరంగములను విన్నాను. పాడినవారెవరో తెలియదు కాని యిట్టివారికి తరంగముల కొరకు అవకాశమును యిచ్చి ఆకాశవాణి వారు తరంగ సంప్రదాయమునకు తీరని నష్టమును కలుగజేయుచున్నారనియనవచ్చును.

పై రెండుతరంగములు రోకంటి పాటలవలె పాడబడినవి. చరణములందలి పాదములన్నియు ఒక విధముగానే నడచినవి. పాటత్రాన్యముగా లేకపోయినను సంప్రదాయమును (బాణిని) అయినను తెలిసి పాడవలసియుండెను. ఈ విధమున శుష్కముగపాడిన దేశమున యిదే ప్రచారమైపోగలదు. ఇదే విధమున పాడవలయును. కాబోలునని తెలియనివారు అనుసరింతురు.

సంప్రదాయము తెలిసినవిద్వాంసులయొద్ద సహజముగ నుండిన రాగతాళములలో శిక్షణను పొందినవారికి మాత్రమే రేడియోవారు తరంగగానము కొరకు అవకాశము నొసంగవలసియుండెను. అటులగాక స్వయముగా ఊహించి, వర్ణించి ఈవిధముగా పాడేవారికి పోగ్రాముఎందులకు లభించినదో తెలియకున్నది. ఈ విషయమై రేడియో అధికారులు విచారణజరిపించుటచాలాఅవసరము.

సంప్రదాయము ననుసరించి తరంగములను ఎటులగానము చేయదగునో నిరూపించగలవారు నేటికిని ఒంగోలు తాలూకా యందుగలరు. కీ. శే. అద్దంకి వేంకట్రాయుడుగారు, కోటచంద్రమౌళిగారు, రావినూతుల వరదరామదాసుగారు, బొమ్మరాజు సీతారామయ్యగారు. ఈ మొదలైనవారు ఈరోజున పాడబడిన తరంగములను వినిన ఎంతడుఃఖపడెడివారో దైవజాలము. కీ. శే. బొమ్మరాజు సీతారామయ్య గారికి మిత్రులును, శిష్యులును అయినవారు యీవాటికిని ఒంగోలు తాలూకాయందుగలరు. ఆంధ్రదేశమున అది ఎంతోదూరమున లేదు. ఆ సంప్రదాయమువారికి అవకాశము నొసంగి తరంగగాన సంప్రదాయమును ఉద్ధరించుట చాలా అవసరము.

తరంగములే కాదు అధ్యాత్మ కీర్తనలు, అష్టపదులు మొదలైనవి కూడ స్వేచ్ఛగారాగ, తాళముల మార్పులతో, భావశూన్యముగ రేడియోలో గానము చేయబడుచున్నవి ఇందులకు కార్యులెవరో తెలియకున్నది. దీనివిట్టి ఇందరు ఉద్యోగులు లేని రోజులలోనే రేడియో ప్రోగ్రాములు బాగుండెడివేమోనని యనుపించుచున్నది,

ఈరోజున భక్తిరంజనిలోతరంగములను పాడినవారు మేమునరిగానే పాడినామనేయెడల సభచేయించి అందు పండితుల సమక్షమున తేల్పవచ్చును.

ఈ విధమున ఆకాశవాణికార్యక్రమములలో జరుగుచున్నఅనర్థకములు తొలగ గలందులకుగాను రసజ్ఞులందరును శ్రద్ధవహించుట చాలాఅవసరం.

ఇట్లు
పుచ్చావేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి
25-11-1960

సిద్ధిపేట ప్రయాణీకుల ఇబ్బంది

ఆర్యా!

సిద్ధిపేట గ్రామంనుంచి హైదరాబాదుకువెళ్ళు బస్సులు యిదివరలోనే సౌకర్యముగా లేకుండెను. ప్రస్తుతము పూర్తి అన్యాయస్థితికి వచ్చింది. ఉదయం నేరుగా గం॥8కు సిద్ధిపేట నుంచి వేళ్ళేదానినిరద్దుచేసి గం॥8-30కు కరీంనగరంనుంచి వచ్చి వెళ్ళు బస్సు ఏర్పాటుచేశారు. దానితో సిద్ధిపేట గ్రామస్తులకు ఉపయోగములేదు. మరియు సాయంకాలము 5-30 లకు లోకలుబసులు జగిత్యాలనుండి డిలెక్స్ వచ్చి వెళ్ళుచున్నది. దానివల్లకూడ సిద్ధిపేట ప్రజలకు వెళ్ళటానికి సౌకర్యములేదు. ఇంతపెద్ద గ్రామానికి ఉదయం డైరక్టుగా బయలుదేరే ఒక బండి లేకపోవటం చాలాఅన్యాయము. ఈఇబ్బందిని గుర్తించి అతి తొందరగా ఆర్.టి.సి. వారు ఉదయం 8గం.లకు ఒకబస్సు, సాయంకాలము 6 గంటలకు ఒకబస్సుడైరెక్టు సిద్ధిపేటనుంచి వెళ్ళే ఏర్పాటు చేయగలరని కోరుచున్నాం.

ఇట్లు
క్లాతుమర్చంట్సు అసోసియేషన్
సిద్ధిపేట.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, నవంబరు 25

ప్రారంభం	32	06
ముగింపు	31	02

సమితి విద్యా, వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ మహాసభ

ప్రాథమిక విద్యపై భారతదేశం తీర్మానానికి ఆమోదం

ప్యారిస్, నవం 25

ఆసియాలో నిర్బంధ ప్రాథమిక విద్యకు సంబంధించిన, సమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ కార్యక్రమాలను 20 ఏళ్లపాటు మంజూరు చేయాలనీ, యీ కార్యక్రమం కోసం నిధులను ఇతోధికంగా కేటాయించాలనీ కోరుతూ భారతదేశం ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని సమితి విద్యావైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ మహాసభ మంగళవారంనాడు ఆమోదించింది.

భారత ప్రభుత్వ విద్యామంత్రి డాక్టరు కె. ఎల్. శ్రీమాలి ప్రతిపాదించిన యీ తీర్మానం 41 ఓట్లతో ఆమోదించబడింది. నిర్ధ్యు లెవ్వరూ తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేయలేదు. ఆసియాలో సార్వజనీన, ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టే విషయమై, ఆసియాసభ్య దేశాలు కరాచీసమావేశంలో రూపొందించిన 20 సంవత్సరాల కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని డాక్టరు శ్రీ మాలి విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో అదనముగా సుమారు మరో 17కోట్ల 50లక్షల మందిపిల్లలను చేర్చుకోవాలనీ, కార్యక్రమ నిర్వహణకింద సుమారు 5600కోట్ల డాలర్లను వెచ్చించాలనీ, ఆ కార్యక్రమంలో సూచించబడింది. అనుకున్న ప్రకారం కార్యక్రమాన్ని సమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ అమలు జరపడం అవసరం అని డాక్టర్ శ్రీమాలి వక్కాణించారు. ఆసియా దేశాల ప్రతినిధులంతా తీర్మానాన్ని ఆమోదిస్తూ ప్రసంగించారు. ఒకదేశంవిద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక వ్యవహారాలలో మరోదేశం కల్పించుకోవడాన్ని గర్హించే అంశాన్ని చర్చా ప్రణాళికలో చేర్చాలని క్యూబా ప్రతినిధివర్గం చేసిన ఒక ప్రతిపాదనపై అంతకు ముందు సర్వసభ్య సమావేశంలో తీవ్రమయిన చర్చ జరిగింది. డాక్టరు శ్రీమాలి సమావేశానికి అధ్యక్షత వహించారు. బుధవారంనాడు సంస్థ కార్యకలాపాలపై డైరెక్టరు జనరల్ నివేదికను గురించి జరిగిన చర్చలో డాక్టరు శ్రీ మాలి కల్పించుకొని ఇలా అన్నారు:-

వెనుకబడిన దేశాలలోని సామాన్యంలో విద్యను వ్యాప్తి చేయడమే విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ ప్రధానకర్తవ్యం. ప్రపంచంలో బడికి వెళ్ళవలసిన పిల్లలలో మాటికి సుమారు 50 మందికి ప్రాథమిక విద్యకూడా లేకుండా పోతోందని సర్వేలవల్ల తేలింది. ఈ పరిస్థితి ఇలా ఉన్నంతకాలం యీసంస్థ నిబంధనావళిలో పొందుపరచిన ఉన్నత ఆశయాలు కార్యరూపం ధరించే అవకాశములేదు. అందువల్ల ఈ కార్యక్రమానికి యీ సంస్థ అత్యధిక ప్రాధాన్యం యివ్వడం అవసరం" గత 2 ఏళ్ళలో సమితిచేసిన కృషిని డాక్టరు శ్రీమాలి ప్రశంసించారు. పెద్ద పెద్ద కార్యక్రమాలను జయప్రదంగా అమలుజరపాలంటే. సమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ కార్యదర్శికాలయంలో ప్రపంచంలోని వివిధప్రాంతాలకు తగిన ప్రాతినిధ్యం లభించేటట్టు చూడవలసిఉంటుందనీ ప్రాతినిధ్యాన్ని అభివృద్ధి పరచడానికై డైరెక్టర్ జనరల్ చేస్తున్నకృషిని తాముప్రశంసిస్తున్నామనీ, డాక్టరు శ్రీమాలిఅన్నారు, భారతదేశం యీవ్యవస్థకృషికి చాలా ప్రాధాన్యం ఇస్తోందనీ, ఈ సంస్థ వృద్ధనాత్మకకృషి ఫలితంగా భయ విద్వేష హింసా శక్తులపై ప్రేమ, సత్యం అంతిమంగా విజయం సాధించగలవని తాము ఆశిస్తున్నామనీ డాక్టరు శ్రీమాలి అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకింద తక్కువ ఖర్చుకు నీటి సరఫరా

81 లక్షల ఎకరాల భూమికి సాగు సదుపాయాలు

న్యూఢిల్లీ, నవం 25

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఒక ఎకరం భూమికి సాగు సదుపాయాలకు 440రూపాయలు అవుతుంది. తగ్గివ్యకం పని ఛార్జీ మామూలు నేలలలో అయితే వెయ్యి ఘనపుటడుగులకు 40రూపాయలూ, రాతి నేలలలో 200 రూపాయలు అవుతాయి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 302 అడుగుల ఎత్తు, 3900 అడుగుల పొడువుగల డాము, 5.44 మిలియను ఎకరా అడుగుల నీరు నిలవచేయగల ఒక జలాశయం హైదరాబాదుకు 100 మైళ్ళదూరంలో నిర్మించబడతాయి.

ఈ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికి 91.12 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవనీ, ఆంధ్రప్రదేశ్‌లో 20.6 లక్షల ఎకరాల భూమి సాగు కాగలదనీ అంచనా.

తృతీయప్రణాళికకు రష్యానుంచి ఋణం

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, నవం 25

తృతీయప్రణాళిక నిర్వహణకు రష్యా ఇచ్చే రూ.60కోట్ల ఋణాన్ని పవిధంగా వివిధప్రయోజనాలకోసం వినియోగించాలి అనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందనీ, పైనెలలో న్యూఢిల్లీకి రాగల ఒకరష్యా ప్రభుత్వ ప్రతినిధివర్గంతో యీవిషయాన్ని చర్చించగలమనీ, ఆర్థికశాఖఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ లోకసభలో శ్రీ రాంకృష్ణగుప్త అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు

ప్రస్తుతం సిబ్బంది సంక్షేమానికి చేసిన ఏర్పాట్లను సమీక్షించి వాటిని ఎలా మెరుగుపరచాలో సూచించేందుకు నెలకొల్పిన ఇంటర్ డిపార్టుమెంటల్ కమిటీ 1961 మార్చిమాసాంతంలోగా తన నివేదికను సమర్పించగలదని తెలుస్తున్నది.

కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ జి. బి. పంత్ లోకసభలో డా॥ రామసుభాగ్‌సింగ్, శ్రీమతి ఇలాపాల్ చౌదరి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ యీసంగతి చెప్పారు. వేతన నిర్ణయక సంఘము సిఫార్సులను అనుసరించియీచర్య తీసుకోబడిందనికూడా ఆయన వివరించారు.

బ్రిటన్‌లో జీవితభీమా కార్పొరేషను వ్యాపారం

బ్రిటన్‌లో జీవితభీమా కార్పొరేషను వ్యాపారం ప్రారంభించడానికి పథకాన్ని సిద్ధపరచడం అయినదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి లోకసభలో శ్రీ రాంకృష్ణ గుప్త మరిముగ్గురు సభ్యులు అడిగినప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ ధ్రువపరచారు.

ఆయుర్వేదాన్ని సాంకర్యం చేయరాదు

విజయవాడ సభలో విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 25

"ఆయుర్వేదం సంపూర్ణమయిన వైద్యశాస్త్రం అష్టాంగ విభాగితమయిన ఆయుర్వేదమున సమస్త వ్యాధులకు పద్యఃఫలదాయకములైన చికిత్సలుగలవు. మానవుని దేవత్వమునకు గొనిపోవు శాస్త్రమాయుర్వేదం. ఈ శాస్త్రాభివృద్ధికి ప్రభుత్వములు తగినంత పోత్సాహం మియ్యకుండుటకు వైద్యులు తగినంత ఆందోళన చేయకపోవడమే కారణం. గనుక వైద్యులెల్లరూ శీఘ్రముగా కృషి చేయడం అవసరం" అని ఆయుర్వేదాచార్య శతావధాని పండిత వి.టి.వి. రామానుజస్వామి 18-11-60 న విజయవాడ శ్రీ వెంకటేశ్వరాయుర్వేద కళాశాల విద్యార్థి సమితిలో ప్రసంగిస్తూ అన్నారు. సభకు పండిత తి.వ. రామానుజస్వామి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి వైద్యశిరోమణి కళాచంద్రశేఖరపథి ఉయవ్యాపిని గూర్చి ప్రసంగిస్తూ తగినంత సరియైన ఆహారము లేనందున యీ వ్యాధి అంకురించునని అందువలన పౌష్టికాహారము ప్రజలకు లభ్యమయినగాని యీవ్యాధి రూపుమాపబడదని చెప్పారు. ఉయవ్యాధి చికిత్సా విధానాన్ని వివరించారు. ఆయుర్వేదాచార్య ముక్కామల వెంకటశాస్త్రి, డా॥ ఆచంట లక్ష్మీపతిగారలుసభ్యనుద్దేశించి అధ్యక్షులు ఆయుర్వేద ప్రాశస్త్యాన్ని వివరించివారు.

ఆయుర్వేదాచార్య శ్రీ అతిసత్య నారాయణశాస్త్రి, విష్ణుభొట్ల రామకృష్ణశాస్త్రిగారలు అభివందనములు తెలిపారు.

కార్మికసంఘాల నమోదు

హైదరాబాద్, నవం 25

కార్మికసంఘాల చట్టంక్రింద దిగువ సంఘాలు నమోదుచేయబడినవి:-

1. గుమాస్తాసంఘం, బెల్లంపల్లి, ఆదిలాబాదుజిల్లా అధ్యక్షుడు శ్రీ శ్రీనివాస అగర్వాలా, కార్యదర్శి శ్రీ జి. వెంకటయ్య.
2. శ్రీ పాదరామయ్య కంపెనీ ఉద్యోగుల సంఘం, కాకినాడ, అధ్యక్షుడు శ్రీయం.వి. సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ ఎ. వి. చలపతిరావు.
3. ఆంధ్ర ప్రావిన్షియల్ పాటరీస్ కంపెనీ ఉద్యోగుల సంఘం, తాడేపల్లి కె.సి.వర్క్స్ పోస్టు గుంటూరుజిల్లా, అధ్యక్షుడు శ్రీ బి. గోవయ్య, కార్యదర్శి శ్రీ ఎ. శివరామకృష్ణయ్య.
4. గుంటూరుజిల్లా మోటారు రవాణాఉద్యోగులసంఘం, కొత్తపేట గుంటూరు అధ్యక్షుడు శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య, కార్యదర్శి, శ్రీ టి. వెంకటేశ్వర్లు.

దేవాదాయ, ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి

శ్రీ కల్లూరి చంద్రమౌళి, డిసెంబరు 9న రాత్రి 9-35 గం.లకు బయలుదేరి తిరుమల వెడతారు. అక్కడ జరిగే అఖిల భారత విద్వత్ పరిషత్తుకు హాజరై డిసెంబరు 14 ఉదయం 5-30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

ప్రాంతీయ సైన్యం ప్రగతి- సమస్యలు

ఆపత్సమయంలో రణరంగంలోకి ఉరకడానికి సన్నద్ధంగాఉండే సుశిక్షితమైన పారరిజర్వు దళాలను తయారు చేసుకోవడం ఏ దేశానికైనా అవసరమే ఎందుకంటే ఆధునిక భావి రక్షణావసరాలన్నిటికీ చాలినంత పెద్ద సైన్యాన్ని ఎల్లకాలం పోషిస్తూ ఉండడం ఏ దేశానికైనా శక్తికి మించిన పని.

ఈ పారరిజర్వుదళాలను వేర్వేరు దేశాలలో వేర్వేరు పేర్లతో పిలవడం కద్దు. బ్రిటన్‌లో దీనిని రిజర్వు ఆర్మీ అంటారు. అమెరికాలో నేషనల్ గార్డు అంటారు. ఆస్ట్రేలియాలో సిటిజెన్స్ మిలిటరీ ఫోర్స్ అనీ, నైనాలో మిలిషియా ఫోర్సు అనీ వ్యవహరిస్తారు. ఇక మనదేశంలోనో దీనిని ప్రాంతీయ సైన్యం అంటాము. 1947 లో స్వాతంత్ర్యం వచ్చాక దేశరక్షణ కార్యక్రమాలకు ఎనలేని ప్రాధాన్యం వచ్చింది. బ్రహ్మాండమైన రెగ్యులర్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని కలకాలం రాని నిపోషిస్తూ ఉండడం సాధ్యంకాదు గనుక, ఆపత్కాలంలో దేశాన్ని ఆదుకోడానికి తర్ఫీదు పొందిన పౌరులతో కూడిన రిజర్వు సైన్యాన్ని నిర్మించడం అవసరమని అధికారులు గుర్తించారు. అప్పటికి ఉన్న ఐటిఎఫ్ దేశావసరాలకు చాలదని భావించి, మామూలు సైన్యంలో ఉండే అన్ని శాఖలతో సమగ్రమైన ఒకకొత్తసైన్యాన్ని-దీనికి ఇప్పుడు ప్రాంతీయ సైన్యం అని ఏర్పాటు చేశారు. దేశరక్షణ వ్యవస్థలో ఇది చాలా కీలకమైన స్థానాన్ని ఆక్రమిస్తోంది. ఆవసరమైనప్పుడు రెగ్యులరు సైన్యానికి ఇది అండగా నిలుస్తుంది. పౌరులుగా తమ తమ వృత్తులు సాగించుకుంటూనే, ఆపత్కాలంలో మాతృదేశ సంరక్షణకోసం ఆయుధాలు ధరించేందుకు వీలుగా మన యువకులు తీరిక వేళలలో మిలిటరీశిక్షణ పొందడానికి ఇది ఆవకాశం కల్పిస్తోంది.

మన పౌరులు ఈ ప్రాంతీయ సైన్యంలో చేరడం ప్రారంభించి ఇప్పటికి 11 ఏండ్లయింది. వర్షజలం జాలులై క్రమంగా ఏరులై, ఉరవడిస్తూ వరవడించినట్లే, మన యీ యువ సైన్యం దినదిన ప్రవర్ధమానమై బలీయమౌతోంది. దేశ ఆర్థిక వ్యవస్థ పెంపొందిన కొద్దీ మన ఈ ప్రాంతీయ సైన్యం కూడా ఇంకా అభివృద్ధి చెందుతుందనడంలో సందేహంలేదు. అయితే దేశ ఆర్థికాభివృద్ధికీ, ప్రాంతీయ సైన్యం అభివృద్ధికీ సంబంధం ఏమిటన్న ప్రశ్న రావచ్చును. ప్రాంతీయ సైన్యం నిర్వహణతో పరిచయం లేనివారికి యీ రెంటికీ ఉన్న సంబంధం ఏమిటో తెలియక పోవచ్చుగాని, పరిచయం ఉన్నవారికిఇది తేటతెల్లమే. ప్రాంతీయ సైన్యంలో శిక్షణ పూర్తి కాలికమైనది కాదు గనుక, ఇతర ఉద్యోగాలు చేస్తున్నవారినే ప్రాంతీయ సైన్యంలో చేర్చుకోవాలన్నది మామూలుగా ఎక్కడైనా పాటించవలసిన ఒక ప్రధాన సూత్రం. కాని మన దేశంలో ఏదో విధంగా ఉద్యోగాన్ని సంపాదించుకోవాలన్న తాపత్రయంతో పెక్కు మంది నిరుద్యోగులు ప్రాంతీయ సైన్యంలో చేరుతున్నారు ఇదిస్పష్టంగా కనిపిస్తున్న యథార్థ విషయం. ఈ విషయాన్ని మనం ఉపేక్షించి ప్రయోజనంలేదు. ప్రాంతీయ సైన్యంలో చేరిన నిరుద్యోగి ఏదో ఉద్యోగం అంటూ చేజిక్కగానే సైన్యాన్ని వదిలిపెట్టి పోతాడు; లేదా తప్పని సరిగా వదిలిపెట్టి పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

ఈ తప్పనిసరి పరిస్థితి ఎందువల్లకలుగుతుందంటే, రెండు కారణాలవల్ల కలుగుతుంది. వేరే స్థలాలలో ఉద్యోగంలో అతడు చేరవలసివాడం లేదా యజమానులు ఏడాదిలో వరసగా రెండు నెలలపాటు అతనిని విడిచిపెట్టడానికి ఇష్టపడకపోవడం. ప్రత్యామ్నాయంగామరొకడ్ని అవ్యవధిలో చేసుకోడానికి యజమానికి తగిన ఆర్థిక స్తోమతులేకపోవడంవల్లనో సమర్థుడైనప్రామినిక్షేవదులుకోవడము ఇష్టంలేకనో యజమాని అనుమతి నిరాకరిస్తూవుంటారు. ఇది ఇలా వుండగా చాలీచాలని ఉద్యోగాలు చేస్తున్నవారు అదనముగాకొంతడబ్బు సంపాదించుకోదల్చుకుంటే, తాము చేస్తున్న ఉద్యోగంలోనే కొద్దిగా ఓవరుటైము ఉద్యోగాలు చేసుకునే డబ్బు సంపాదించుకోడానికి ఇష్టపడతారుగాని ప్రాంతీయ సైన్యంలో చేరరు. వారికి ఇది అంతలాభసాటి కాదు. ఇకపోతే మంచిస్థితిలో ఉన్నవారు ఏ కమిషన్డుఆఫీసరో అయితేనే ప్రాంతీయ సైన్యంలో చేరడానికి వస్తారుగాని సిపాయిలుగా చేరడానికి మాత్రంరారు. దీనినిబట్టి దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాంతీయసైన్యంఅభివృద్ధికి గలసంబంధంమిటో స్పష్టపడుతుంది. పది ఏమైనా యీ 11 ఏళ్ళలో మన ప్రాంతీయ సైన్యం సాధించిన అభివృద్ధిచూస్తే అది ఆపటికాయేడు బలపడుతున్నట్లు, పటిష్టమైన రక్షణ సాధనముగాత్వరలో నెరుపొందనున్నట్లూ, నమ్మకంకలగకపోదు.

ప్రాంతీయసైన్యం పాటవం, సరియైన సిబ్బందిని తగినంతమందిని సమీకరించడంపై వారు క్రమంతప్పకుండా శిక్షణకు హాజరవడంపై ఆధారపడి వుంటుంది. ఈ రెండు విషయాలలోను ఇప్పుడే క్రమంగా అభివృద్ధి కన్పిస్తోంది. ప్రాంతీయసైన్యంలో చేరవలసిందని యజమానులే ఉద్యోగులను ప్రోత్సహించినవాడు ప్రాంతీయ సైన్యానికి ఇంకా ప్రోద్బలం చేకూరుతుంది. శిక్షణ పొందినకాలంలోనూ మిలిటరీ సర్వీసు చేసినకాలంలోనూ ఆర్థికంగా ఉద్యోగికి నష్టం సంభవించదని యజమానులు హామీఇవ్వాలి. దేశభద్రతకే ముప్పువాటిల్లిన ఏవో అసాధారణ పరిస్థితులలోతప్పమిలిటరీ సర్వీసుఅనేది మామూలుగా చేయవలసిరాదు. కాబట్టి ప్రాంతీయ సైన్యంలోచేరడంఅంటే ఇది స్వార్థత్యాగంతోకూడిన విషయం. ఈ త్యాగాలను ప్రతివారూ తమ మనుగడకోసమైనా చేయవలసి ఉంటుంది. ఎందుకంటే నేటి యుద్ధాలకు సరిహద్దులంటూ ఉండవు. అందరు యుద్ధం యొక్క దుష్ప్రభావానికి వరోక్షంగానో ప్రత్యక్షంగానో గురికావలసి వుంటుంది. భారత దేశంలాంటి పెద్దదేశంలో ప్రాంతీయ సైన్యం కూడా తగినంత పెద్దదిగా ఉండాలి. ఈసైన్యంలో ఇంకా ఎక్కువ కాలంపాటు సిబ్బందికి కొరతసాగనివ్వరాదు. ప్రాంతీయ సైన్యంలోని వారికి కూడా మామూలుసైన్యంలో ఆదే స్థాయిలోఉండే వారికిఎంతజీతభత్యాలు వస్తాయో అంతేవచ్చినామొత్తంమీద ఇది జనాన్ని అట్టే ఆకర్షించినట్లుకన్పించదు. నిజానికి ప్రాంతీయ సైన్యంలో చేరడంఎంతో లాభసాటి అయిన ఉపయోగకరమైన వృత్తి. అటు డబ్బుకు డబ్బువస్తుంది, ఇటు కష్టార్జిత స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకునే నేర్పూఅలవడుతుంది. ఉత్తమ పురుషుడికి తగిన సంపూర్ణ వ్యక్తిత్వమూఅలవడుతుంది. ఇది కాలంలో హరించిపోని శాశ్వత లాభం. తద్వారా అన్నిరకాల వ్యక్తులతో సామరస్యంగా కలిసిమెలిసి పనిచేయగల ఆరోగ్య వంతుడైన క్రమశిక్షితుడైన ఉద్యోగి యజమానులకూ లభిస్తాడు. దీనివల్ల అందరికీ లాభమే గనుక ప్రాంతీయ సైన్యం ఉపయోగాన్ని దేశంలో అందరూఇప్పటికంటే స్పష్టంగా అవగాహన చేసుకోవడము గుర్తించడం ఎంతైనా అవసరం. ఇంతవరకు చెప్పినదానినిబట్టి, ప్రాంతీయ సైన్యానికి పర్మినెంటు సహకారాలేమీ లభించలేదని భావించరాదు. ప్రాంతీయసైన్యానికి పరోయ సైన్యాలకుతోడ్పడాలనే ఉద్దేశ్యంతో, అనేక మంది పారిశ్రామికులు, వ్యాపారులు, ఇతర పెద్దలు కొంతాయి మద్రాసులో పరోయసైన్యాలకు సంబంధించిన సంస్థలను ఏర్పాటుచేశారు. కలకత్తాలో అనేక పారిశ్రామిక సంస్థలు వ్యాపార సంస్థలు, ప్రాంతీయ సైన్యానికి సముచితస్థానాన్నే ప్రదర్శిస్తున్నాయి. దేశంలో అక్కడ